

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త


తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 280 శుక్రవారం 09 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

దేశం 5జీ-రీచ్‌అవుట్ భవిష్యత్తు వైపు పయనిస్తోంది



- టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకే 'డిజిటల్ ఇండియా'
- డిజిటల్ ఇండియా అనేది టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తెచ్చే దిశగా జరిగిన ప్రయత్నమే
- ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో మోదీ ప్రసంగించారు.
- "డిజిటల్ అంతరం రూపంలో దేశం పెద్ద సవాలును ఎదుర్కొంటోంది
- గత 10-12 ఏళ్లుగా మొబైల్ ఫోన్ ఆధునిక సమాచార సాధనంగానే కాకుండా, సుపరిపాలనకు ఒక ముఖ్య సాధనంగా కూడా ఆవిర్భవించింది
- మొబైల్ ఫోన్ డిజిటల్ ఇండియా దార్శనికతకు కేంద్ర బిందువు

పెండింగ్ సమస్యలు పరిష్కరించండి



- ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ
- రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక పరిస్థితిపై వివరణ
- దిల్లీలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురుతో సమావేశం
- దేశవ్యాప్తంగా రహదారుల నెట్‌వర్క్, పవర్ గ్రిడ్ వంటివి ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే జరిగాయి
- ఇప్పుడు నదుల అనుసంధానం ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తే వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది

అమరావతి

దిల్లీలో రెండో రోజు సీఎం చంద్రబాబు వరుస భేటీలతో బిజీబిజీగా గడిపారు. ఈ క్రమంలోనే చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోదీతో సుమారు గంటన్నరపాటు సమావేశమయ్యారు. ప్రధాని నివాసం సెవన్ లోకకల్యాణ్ మార్గ్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా నదుల అనుసంధానంపై ఇరువురు చర్చించారు. పోలవరం ప్రాజెక్ట్ తాజా నివేదికతో పాటు గోదావరి కావేరి నదుల అనుసంధానం వల్ల కలిగే లాభాలను మోదీకి ముఖ్యమంత్రి వివరించారు. ఈ అనుసంధానం జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు నీరు సమృద్ధిగా అందుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా రహదారుల నెట్‌వర్క్, పవర్ గ్రిడ్ వంటివి ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే జరిగాయని మోదీకి చంద్రబాబు వివరించారు. ఇప్పుడు నదుల అనుసంధానం ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తే వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని - మిగతా3లో

మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత



- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారు
- పర్చూరు నియోజకవర్గంలో పర్యటించిన అనిత
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న హోంమంత్రి
- గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం శు

భపరిణామమని వ్యాఖ్య



చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం

- సీఈసీ రాజీనామా చేయాల్సిందే'
- మోదీ, షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద ఇండీ నేతల ప్రార్థనలు
- రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన ఇండీ కూటమి నేతలు
- కన్నాట్‌ప్లేస్ నుంచి రాజ్‌ఘాట్‌కు ర్యాలీగా చేరుకున్న ఇండీ కూటమి నేతలు
- మోదీ, అమిత్ షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద నేతల ప్రార్థనలు




సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దు చేయాలి.. సుప్రీంకోర్టులో పిటిషన్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్
- ఇద్దరు కమిషనర్ల నియామకం, 2023 చట్టంపైనా పిటిషన్‌లో అభ్యంతరం
- సెలక్షన్ కమిటీ నుంచి సీజేఐని తొలగించడాన్ని ప్రశ్నించిన పిటిషనర్
- సీఈసీ రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు

పెట్టుబడులతో రండి.. ఫలాలు అందుకోండి

- సీఐఐతో 3 దశాబ్దాలుగా అనుబంధం
- దిల్లీ సీఐఐ సదస్సులో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో ఇండియా నంబర్ 1గా ఉంది
- భారత్‌లో సింగిల్ పవర్ గ్రిడ్ ఉందని, అమెరికాలో కూడా ఇది లేదు
- ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా
- నేను తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయంలో నంబర్ 1గా ఉంది



అమరావతి

విశాఖలో నవంబర్‌లో జరగనున్న సీఐఐ సదస్సులోనే ఎస్క్రో ఖాతాను ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పారిశ్రామికవేత్తలందరికీ ఈ ఖాతా నుంచే నేరుగా రాయితీలు, ప్రోత్సాహకాలను చెల్లిస్తామని స్పష్టం చేశారు. గతేడాది నిర్వహించిన సదస్సులో ఈ హామీ ఇచ్చామని గుర్తు చేసిన చంద్రబాబు ఏడాదిలోనే ఖాతాను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. విశాఖలో నవంబర్‌లో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సన్నాహకంగా దిల్లీలో ఏర్పాటు చేసిన సీఐఐ సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. సీఐఐతో తనకు మూడు దశాబ్దాలుగా అనుబంధం ఉన్నట్లు గుర్తు - మిగతా3లో



పార్టీ కంటే ఎవరూ గొప్ప కాదు

- అందరూ కట్టుబడి పని చేయాలి
- ఐటీడీపీని మరింత బలోపేతం చేయాలని లోకేశ్ దిశానిర్దేశం
- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఐటీడీపీని సాంకేతికంగా బలోపేతం చేయాలి
- వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలి

అమరావతి

ఐటీడీపీలో వ్యక్తుల కంటే వ్యవస్థకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇవాళ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఐటీడీపీపై నిర్వహించిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని - మిగతా3లో



సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు

- జస్టిస్ దీపాంకర్ దత్తా
- దేశంలో పెరిగిపోతున్న నేరాల గురించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- గతంలో హత్య కేసుల్లో శిక్షలు 'అరుదైన వాటిలో అత్యంత అరుదైన' సిద్ధాంతం ఆధారంగా ఉండేది
- 'క్షమా గుణానికి ఎక్కడో ఒక చోట ఎండ్ కార్డ్ పడాలి

బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక ఎన్నికలు

- స్థానిక సంస్థల ఏర్పాట్లపై అధికారులతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్
- స్థానిక సంస్థల ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం
- ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు



పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. అదేవిధంగా ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక పరిస్థితిపై ప్రధానికి సీఎం తెలియజేశారు. వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాల కోసం చేపట్టిన అభివృద్ధి పనులకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో ఏపీలో 53 శాతం లోటు వర్షపాతం నమోదైందని ఇది వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపిందని చంద్రబాబు పేర్కొన్నారు. కరవు నష్టాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు. అలాగే మదనపల్లెలో ప్రారంభించిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ లక్ష్యాలను కూడా ప్రధానికి చెప్పారు. విశాఖకు మెట్రోను మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల ప్రస్థానంపై ప్రధానికి సీఎం శుభాకాంక్షలు తెలిపారు. దేశ సేవలో అరుదైన ఘనత సాధించిన మోదీ సేవలను కొనియాడారు. సీఎం, పీఎంగా స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని చూపారన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో దేశానికి సేవలు అందించారని ప్రశంసించారు. అనంతరం విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రికను మోదీకి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అందించారు.



అంతకుముందు చంద్రబాబు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న వివిధ అంశాలపై చర్చించారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించామన్న సీఎం ఆ అంశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చొరవ తీసుకోవాలని అమిత్? షాను విజ్ఞప్తి చేశారు.

నిధుల కొరత రాకుండా చూడండి

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను చంద్రబాబు కలిశారు. రూ.30,000ల కోట్లతో చేపట్టిన జల్‌జీవన్ మిషన్-అమరజీవి జలధార పనుల వివరాలను అందజేశారు. పోలవరం పనుల పురోగతిపై ఇరువురు నేతలు సమీక్షించారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం నిర్మాణం పూర్తి చేసి, జాతికి అంకితం చేసేలా పనులు వేగంగా జరుగుతున్నాయని సీఎం పేర్కొన్నారు. పోలవరం నిర్మాణానికి ఎలాంటి నిధుల కొరత రాకుండా చూడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. ఏపీలో 95 లక్షల గ్రామీణ కుటుంబాల్లో 62 లక్షల మంది ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని సీఆర్? పాటిల్?కు చంద్రబాబు వివరించారు. తాజాగా 27 లక్షల గ్రామీణ కుటుంబాలకు మంచినీటి కనెక్షన్లు అందించేలా జేజేఎం-అమరజీవి జలధార పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. అత్యంత ప్రాధాన్యతతో చేపట్టిన పనులకు నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేసేలా చూడాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఐదు నదుల అనుసంధానం పైనా చర్చించారు.

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయిన చంద్రబాబు అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. 189 కిలోమీటర్ల పొడవైన ఓఆర్?ఆర్? అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా అత్యంత కీలకమని చంద్రబాబు వివరించారు. రాష్ట్ర తీర ప్రాంత అభివృద్ధితో పాటు కనెక్టివిటీ పెంచేందుకు దోహదపడే బీచ్ రోడ్డు తీరప్రాంతంలోని నగరాలు, పర్యాటక ప్రాంతాలు, పోర్టులు, పారిశ్రామిక కేంద్రాల మధ్య మెరుగైన అనుసంధానం కల్పించేందుకు బీచ్ రోడ్ ఉపయోగపడుతుందని అమిత్? షాకు చంద్రబాబు వివరించారు. పోలవరం ప్రాజెక్టు వద్ద ఎడమ, కుడి గట్లను కలిపేలా ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రాజెక్టుకు అనుబంధంగా అవసరమైన రహదారి, వంతెనల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమైన సీఎం పోర్టుల అభివృద్ధికి 20,378 ఎకరాల ఉప్పు భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. ఏపీలోని వాణిజ్య పంటలకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సంస్థల ఎన్నికలు

ఏపీలో స్థానిక ఎన్నికల ముందస్తు ఏర్పాట్లు, సంసిద్ధతపై విజయవాడలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా, కార్యదర్శి డా. మల్లికార్జున్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ, మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ డైరెక్టర్ సంపత్‌కుమార్‌తో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, నగర పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపైనే ప్రధానంగా చర్చించినట్లు పునేఠా తెలిపారు. సున్నితమైన ప్రాంతాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పటిష్ఠ చర్యలు ఉండాలని ఆదేశించారు.

ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ ద్వారానే ఇవి జరుగుతాయని చెప్పారు. ఇప్పటికే అవసరమైన బ్యాలెట్ బాక్సులను స్థానిక సంస్థల వారీగా సిద్ధం చేశామన్నారు. ఇందుకోసం రెండు నెలలుగా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాలెట్ ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్‌ను ఫైనల్ చేస్తామని అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు.



సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులపై తీర్పు మేరకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయగానే ఎన్నికలను విడతల వారీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ అనేది పంచాయతీరాజ్, మున్సిపల్? యాక్ట్? ప్రకారం 15 రోజుల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారని అనిల్ చంద్ర పునేఠా తెలియజేశారు.

"ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తాం. బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. అవసరమైన బ్యాలెట్ బాక్సులను ఇప్పటికే స్థానిక సంస్థల వారీగా సిద్ధం చేశాం. రెండు నెలలుగా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నాం. ఎన్నికలకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎన్నికల నిర్వహణకు సిద్ధం." - అనిల్ చంద్ర పునేఠా, రాష్ట్ర ఎన్నికల కమిషనర్

కాసులు కురిపిస్తున్న మొగలి పువ్వులు

శ్రీకాకుళం : కాకుళం జిల్లాలో రైతులు వినూత్నంగా మొగలి సాగు చేస్తున్నారు. మొగలి మొక్కల్ని నాటి పుష్పాలతో లాభాలు పొందుతున్నారు. మొగలి పుష్పాల నుంచి తీసిన ఆయిల్‌తో భారీగా ఆదాయం వస్తోంది. మొగలి పువ్వుల నుంచి తీసిన ఆయిల్ లీటర్ రూ.2.50 లక్షలు పలుకుతోంది.. సీజన్‌లో అంతకుమించి కూడా డిమాండ్ ఉంటోంది. ఈ ఆయిల్‌ను ఇతర రాష్ట్రాలు, విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు. మొగలి పువ్వుల గురించి మనం వినే ఉంటాం.. కొంతమంది ఇళ్ల దగ్గర ఈ మొగలి చెట్లను పెంచుతుంటారు. రైతులు పొలాలు, కాలువ గట్లపై కూడా పెంచుతారు. తీర ప్రాంతాల్లో ఉండే భూములకు ఈ మొగలి చెట్లు ఎత్తుగా, దట్టంగా పెరిగి రక్షణ గోడగా నిలుస్తాయి. అలాంటి మొగలి చెట్లు శ్రీకాకుళం జిల్లాలో రైతులకు ఆదాయాన్ని తెస్తున్నాయి.. పలు మండలాల్లో దాదాపు 6 వేల హెక్టార్లలో మొగలిని సాగు చేస్తున్నారు. ఈ మొగలి పువ్వుల్ని ఎగుమతి చేసి ఆదాయాన్ని పొందుతున్నారు. ఇక్కడి నుంచి మొగలి పువ్వులు విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు.ఒక్క కొమ్మ నాటితే ఏడాదిలోగా పిలకలువేస్తూ కంచెగా మారుతుంది. అలాగే ఈ చెట్లకు తెగుళ్లు కూడా రావు.. చుక్కనీరూ అవసరం లేదు. ఏడాదిలో ఒక్కో మొగలి చెట్టు నుంచి నాలుగు నెలల పాటు వెయ్యి పూల వరకు వస్తాయి. మొగలి పువ్వును రైతులు దాదాపు రూ.14 నుంచి 16 వరకు విక్రయిస్తున్నారు. అదే సీజన్‌లో అయితే ఈ ధర ఎక్కువగా ఉంటుంది. జులై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో ఈ పూలకు డిమాండ్ ఉంటుంది. అంతేకాదు శ్రీకాకుళం జిల్లాలో ఈ మొగలి పువ్వుల నుంచి అత్తరు తయారు చేసే పరిశ్రమలు కూడా ఉన్నాయి. అక్కడ



ఇత్తడి పాత్రల్లో ఈ మొగలి పువ్వులను వేసి వేడి చేస్తారు.. అనంతరం అందులో నుంచి వచ్చే ఆవిరినిమరో పాత్రలోకి వెళ్లేలా చూస్తారు. అక్కడ చల్లబడిన నూనెను మరో పాత్రలో నిల్వ చేస్తారు.ఈ నూనె సీజన్‌ను బట్టి లీటర్ రూ.2.50 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు పలుకుతుంది. శ్రీకాకుళం జిల్లా నుంచి ఈ నూనెను చైనా, రష్యా, అమెరికా వంటి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారు. కాన్పూర్, భువనేశ్వర్, జైపూర్, కోల్‌కతా వ్యాపారులు కూడా ఈ ద్రావణాన్ని కొనుగోలు చేస్తారు. ఈ ద్రావణం ఒక లీటరు సేకరించాలంటే.. దాదాపు 20వేల మొగలి పువ్వులు కావాలి. ఈ ద్రావణాన్ని కాస్మెటిక్స్, ఔషధాల్లో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అంతేకాదు కీళ్ల సంబంధిత వాత నొప్పులు తగ్గిస్తుందని చెబుతుంటారు. ఈ మొగలి పువ్వుల నుంచి తీసే ద్రావణాన్ని ఒడిశాలోని అగర్‌బత్తీల తయారీకి కూడా పంపిస్తుంటారు. ఈ మొగలి సాగు కూడా వ్యవసాయ అనుబంధంగా ఉందని.. తమకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తే బావుంటుందని రైతులు కోరుతున్నారు.వాస్తవానికి సముద్ర తీర ప్రాంతాలతో పాటుగా కొబ్బరి, జీడిమామిడి తోటలకు రైతులు కంచెలా ఈ మొగలి మొక్కల్ని పెంచుతుంటారు. పొలం గట్లపై, కాలవ గట్లపై కనిపించే ఈ మొగలి చెట్లు ఇప్పుడు రైతులకు ఆదాయాన్ని తీసుకొచ్చేవిగా మారాయి. కొంతమంది రైతులు కొబ్బరి తోటలతో నష్టాలు వచ్చాయని.. వాటిని తొలగించి మొగలి మొక్కల్ని నాటుతున్నారు. ఈ పుష్పాల ద్వారా ఆదాయాన్ని పొందుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో రైతులు మాత్రమే కాదు మరికొన్ని చోట్ల కూడా కొంతమంది మొగలి సాగుకు సిద్ధమవుతున్నారు.

నెల్లూరు మేయర్ అభ్యర్థి ఖరారు...

నెల్లూరు : ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరానికి సంబంధించి అధికారిక నోటిఫికేషన్, రిజర్వేషన్ల ప్రక్రియ ఇంకా కొలిక్కి రాకముందే.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ ఆనం విజయ్‌కుమార్ రెడ్డి పేరును పార్టీ తరపున అధికారికంగా ఖరారు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వైసీపీ ప్రకటించిన మొట్టమొదటి మేయర్ అభ్యర్థి ఆనమే.ఆనం కుటుంబంలో చాలా కాలం క్రితమే చీలిక వచ్చింది. ఆనం విజయ్ కుమార్ రెడ్డితో ఇతర సోదరులకు సంబంధాల్లేవు. విజయ్‌కుమార్ రెడ్డి చాలాకాలంగా పార్టీలోనే కొనసాగుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల వేళ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీలోకి ఫిరాయించడంతో, నెల్లూరు రూరల్ బాధ్యతలను జగన్ ఆయనకే అప్పగించారు. అటు ఆనం విజయ్‌కుమార్ రెడ్డి సతీమణి అరుణమ్మ గతంలో నెల్లూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. ఆనం కుటుంబానికి నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాత పరిచయాలు, బలమైన క్యాడర్ బలం కార్పొరేషన్ పోరులో పార్టీకి ఉపయోగపడుతుందన్న లెక్కలతోనే జగన్ ఈ ముందస్తు ప్రకటన చేసినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.నెల్లూరు వైసీపీలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఆదాల ప్రభాకర్ రెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి వర్గాల మధ్య సమన్వయం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్ ఎవరి వాదన వినకుండా ఆనం విజయ్ కుమార్ ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల నగరంలోని ఇతర వర్గాల ఆశావహులు, ద్వితీయ శ్రేణి నేతలు ఏ మేరకు సహకరిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. టీడీపీ తరపున నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ, రూరల్‌లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు ఎమ్మెల్యేలుగా చక్రం తిప్పుతూ క్షేత్రస్థాయిలో తిరుగులేని పట్టు సాధించారు. ధికార పక్షాన్ని ఎదుర్కోవడానికి అవసరమైన ఆర్థిక, అంగబలాన్ని సమకూర్చుకోవడం వైసీపీకి పెను సవాలే. అంతర్గత గ్రూపు విభేదాలను చక్కదిద్దకుండా, రిజర్వేషన్లు తేలకుండానే ముందస్తుగా విసిరిన ఈ మేయర్ పాచికతో జగన్ పార్టీ కేడర్‌ను ఎన్నికల సమరానికి సిద్ధం చేయగలరా లేక అసంతృప్తుల రూపంలో కొత్త తలనొప్పులు కొనితెచ్చుకున్నారా అన్నది వేచి చూడాలి.రిజర్వేషన్లు తేలకుండానే ముందస్తుగా విసిరిన ఈ మేయర్ పాచికతో జగన్ పార్టీ కేడర్‌ను ఎన్నికల సమరానికి సిద్ధం చేయగలరా లేక అసంతృప్తుల రూపంలో కొత్త తలనొప్పులు కొనితెచ్చుకున్నారా అన్నది వేచి చూడాలి.

పెట్టుబడులతో రండి.. ఫలాలు అందుకోండి

-మొదటిపేజీ తరువాయి

చేశారు. డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో ఇండియా నంబర్ 1గా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. భారత్‌లో సింగిల్ పవర్ గ్రిడ్ ఉందని, అమెరికాలో కూడా ఇది లేదని చెప్పారు. రోడ్ గ్రిడ్ విషయంలో భారత్ రెండో స్థానంలో ఉన్నట్లు చెప్పారు. "1895లో సీఐఐ కోల్‌కతాలో ఏర్పాటైంది. 1996 ప్రాంతంలో నేను సీఐఐని ప్రమోట్ చేశాను. 1990లో వచ్చిన ఐటీ విప్లవాన్ని నేను అందిపుచ్చుకున్నా. ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా. నేను తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయంలో నంబర్ 1గా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. పెట్టుబడిదారులు అనుమతి కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేదు. అంతా ఆన్‌లైన్‌లోనే. రియల్ టైమ్‌లో పరిష్కరించేలా చర్యలు చేపట్టాం. ఏపీలో డిజిటల్ హబ్, డేటా సెంటర్లు వస్తున్నాయి. ఇటీవలే రాయలసీమ ప్రాంతంలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టును ప్రారంభించాం" అని చంద్రబాబు తెలిపారు.

పరిపాలనలో కృత్రిమ మేధస్సు

"రాష్ట్రంలో సముద్ర తీరాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రతి 50 కి.మీకు పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ ఉండేలా ప్లాన్ చేస్తున్నాం. పోర్టుల అనుసంధానానికి, కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేశాం. పుట్టపర్తిలో డిఫెన్స్, ఏరోస్పేస్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. అతిపెద్ద రక్షణ తయారీ కేంద్రానికి రాష్ట్రంలో అడుగులు పడ్డాయి. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా రంగాల్లో రాష్ట్రం నుంచి ఎగుమతులకు చర్యలు చేపట్టాం.

పరిపాలనలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు జోడించి సేవలు వేగవంతం చేశాం. రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీతో సేవల వేగవంతానికి చర్యలు చేపట్టాం. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ప్రారంభానికి చర్యలు ప్రారంభించాం. అమరావతిని గ్లోబల్ టెక్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

"దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ప్రారంభానికి చర్యలు ప్రారంభించాం. అమరావతిని గ్లోబల్ టెక్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేశాం. విశాఖను ప్రపంచంలోనే అత్యంత సుందరమైన నగరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు. రాష్ట్రాభివృద్ధికి బిల్డ్ ఏపీ నినాదాన్ని ముందుకు తెచ్చాం. ప్రధాని మోదీ కాంక్షిస్తున్న 2047 నాటికి వికసిత్ భారత్ సాధ్యం. భారత్ అభివృద్ధి ఇప్పుడిప్పుడే మరింత వేగం పుంజుకుంది. మరో 15 ఏళ్లలో నూతన భారత్‌ను చూస్తాం. మోదీ నాయకత్వంలో ఇండియా గ్రోత్ అన్‌స్టాపబుల్. పెట్టుబడులతో రండి, ఫలాలు అందుకోండి." -

పార్టీ కంటే ఎవరూ గొప్ప కాదు

-మొదటిపేజీ తరువాయి

లోకేశ్ చెప్పారు. వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని లోకేశ్ పేర్కొన్నారు. ఐటీడీపీ కమిటీల నియామకాలను త్వరగా పూర్తి చేయడంతో పాటు సభ్యులందరినీ 'మై టీడీపీ యాప్'తో అనుసంధానించాలని సూచించారు. ఇతర పార్టీ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ సాంకేతికంగా ఐటీడీపీ మరింత బలోపేతం కావాలని లోకేశ్? దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో పల్లా శ్రీనివాసరావు, చింతకాయల విజయ్?తో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్‌తో లోకేశ్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్న సీనియర్ల అనుభవాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పార్టీ లైన్‌కు కట్టుబడి ప్రతి నాయకుడు పని చేయాలని, సీనియర్ నేతలకైనా ఇదే వర్తిస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని ప్రతి నాయకుడు పనిచేయాలని సూచించారు. 50 వేల మంది నేతలకు శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటివరకు 8300 మంది క్లస్టర్, బూత్ ఇంఛార్జ్?లకు శిక్షణ పూర్తైందని చెప్పారు. పనితీరు ఆధారంగానే నాయకులకు గుర్తింపని, ఇందులో సిఫార్సులు, పైరవీలకు తావులేదని లోకేశ్ స్పష్టం చేశారు. గ్రాస్‌రూట్ కేడర్‌కు పార్టీ కార్యక్రమాలను చేరువ చేసేందుకు ఏఐని వినియోగిస్తున్నట్లు చెప్పారు. అధునాతన టెక్నాలజీపై ప్రతి నాయకుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పార్టీ కేడర్ ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ కొనసాగింపునకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. తొలిదశలో అవకాశం రానివారికి మలివిడతలో అవకాశం కల్పిస్తామని లోకేశ్ పేర్కొన్నారు.

మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఈరోజు పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి ఆమె రూ.75 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రూ.3 కోట్ల విలువైన స్త్రీ నిధి రుణాలను, పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనిత మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం శుభపరిణామమని, దీని ద్వారా సుమారు 28 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలుగుతుందని వివరించారు. "గొడ్డలి పార్టీ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది" అని అనిత అన్నారు. రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు 'ఈగల్ టీమ్స్' ఏర్పాటు చేశామని, మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

విజయసాయి గ్రౌండ్ వర్క్ సీరియస్ గానే ఉందే

తిరుపతి : ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమవుతున్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మరో కీలక ప్రకటన చేశారు. ఇప్పటివరకు ప్రజల ఎజెండాగా 15 అంశాలను ప్రకటించానని, ఈ నెల 8న తిరుపతిలో నిర్వహించనున్న తన నాలుగో ప్రెస్‌మీట్‌లో మరో ఐదు ప్రతిపాదనలను ప్రజల ముందుంచనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.కలియుగ దైవమైన తిరుమలేశ్వరుడి సన్నిధిలోని తిరుపతిని ఈ సమావేశానికి వేదికగా ఎంచుకున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. రాయలసీమ ఎదుర్కొంటున్న కరువు, ఎల్‌నినో ప్రభావం, ఉపాధి అవకాశాల కొరతతో జరుగుతున్న వలసలు వంటి అంశాలపై సమావేశంలో మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు.అదే సమయంలో రాష్ట్ర రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయిస్తున్న రెండు కుటుంబాలపై కూడా తన విమర్శలను కొనసాగించనున్నట్లు ఆయన సంకేతాలిచ్చారు. రాయలసీమ అభివృద్ధి, ప్రాంతీయ సమస్యలు, రాష్ట్ర రాజకీయాల్లో కుటుంబాల ప్రభావం వంటి అంశాలను ప్రస్తావించనున్నట్లు తెలిపారు. గతంలోనూ రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు, ఉపాధి, యువతకు అవకాశాలపై ఆయన పలు వ్యాఖ్యలు చేశారు.మన సంస్కృతి, భారతీయతపై జరుగుతున్న దాడుల అంశాన్ని కూడా తిరుపతి సమావేశంలో ప్రస్తావిస్తానని విజయసాయిరెడ్డి చెప్పారు. రాష్ట్రంలోనే ఒక వర్గం మైనార్టీగా మారిపోయే పరిస్థితి రాకుండా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, దీనికి సంబంధించి మరో ఐదు ప్రతిపాదనలను ప్రజల ముందు ఉంచుతానన్నారు. అయితే ఆ ఐదు ప్రతిపాదనలు ఏమిటన్నది ఆయన ఇంకా వెల్లడించలేదు. విజయసాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రక్రియను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. విజయదశమి తర్వాత పార్టీని ప్రారంభించే దిశగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని గతంలో వెల్లడించారు. పార్టీ విధానాల్లో ప్రజల ఆదాయాన్ని పెంచడం, నిత్యావసరాల ధరలను తగ్గించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, విద్యుత్-విద్య-ఉద్యోగాలకు ప్రాధాన్యం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. యువతకు రాజకీయాల్లో పెద్దపీట వేస్తామని కూడా ప్రకటించారు.ఇప్పటివరకు విజయసాయిరెడ్డి విజయవాడ, అనంతపురం, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో తన రాజకీయ కార్యాచరణకు సంబంధించిన అంశాలను వెల్లడించారు. రాయలసీమ తర్వాత ఉత్తరాంధ్రకు కూడా ప్రాంతీయ అభివృద్ధి, నీటి సమస్యలు, వలసలు, పరిశ్రమలు వంటి అంశాలపై ఆయన ప్రత్యేక ప్రతిపాదనలు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తిరుపతిలో జరగనున్న నాలుగో ప్రెస్‌మీట్‌లో విజయసాయిరెడ్డి ప్రకటించబోయే ఐదు కొత్త ప్రతిపాదనలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

కమల్ అమృత్ వాణి-280



కార్యే యథార్థతా యత్ర నైపుణ్యం తత్ర శోభతే।
సూక్ష్మదృష్ట్యా కృతం కర్మ దీర్ఘకాలఫలం దదేత్ ॥
తాత్పర్యం: ఏ పని చేసినా దాన్ని త్వరగా ముగించడం మాత్రమే లక్ష్యం కాకూడదు.చిన్న విషయాలను శ్రద్ధగా గమనించినప్పుడే పనిలో నాణ్యత, అందం, ప్రయోజనం పెరుగుతాయి. సూక్ష్మమైన లోపాన్ని ముందుగానే గుర్తిస్తే భవిష్యత్తులో పెద్ద సమస్యను వారించవచ్చు.నైపుణ్యం అనేది వేగంలో మాత్రమే కాదు,చేసే పనిపట్ల చూపే శ్రద్ధలో కూడా ఉంటుంది.మన చేతిలో ఉన్న ప్రతి పనిని బాధ్యతగా తీర్చిదిద్దితే ఆ పని మన వ్యక్తిత్వానికి అద్దంలా నిలుస్తుంది.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

అనారోగ్యానికి గురైన మండే మాఫీరాను పరామర్శించిన మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివా రెడ్డి







వేముల కదిలించే వార్త అక్టోబర్ 8:

ఇటీవల అనారోగ్యానికి గురైన వేముల మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మండే మాఫీరాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివా రెడ్డి పరామర్శించారు, వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా వెంకటనారాయణ, మాజీ ఎంపీటీసీ నారుబోయిన రాధాకృష్ణయ్య, గండి నాగభూషణం, మూలి వసుదేవ రెడ్డి, పెండ్లూరు మాజీ సర్పంచ్ నాగేళ్ల మహేశ్వర్ రెడ్డి, యర్రగొర్ల చలపతి, నారుబోయిన ఆంజనేయులు, నారుబోయిన గంగాధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యం

-యూపీహెచ్‌సీలో నగరిగుట్ట లో అవగాహన సదస్సులి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 8

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నగరిగుట్ట అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, వాటి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ స్నేహ ప్రత్యూష, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మరియు ఇతర అధికారులు మాట్లాడుతూ... వర్షాకాలం, శీతాకాలాల్లో దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ముఖ్య సూచనలు దోమలు పుట్టకుండా: ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. పాత టైర్లు, కొబ్బరి బొండాలు, కూలర్లలో నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలి. దోమలు కుట్టకుండా: రాత్రి వేళల్లో దోమతెరలు, ఒళ్లంతా కప్పే దుస్తులు ధరించాలని సూచించారు. డ్రైడే – డ్రైడే: ప్రతి శుక్రవారం "డ్రైడే – డ్రైడే"గా పాటించి ఇళ్లలోని నీటి తొట్లు, డ్రమ్ములను ఖాళీ చేసి, ఎండబెట్టి తిరిగి శుభ్రమైన నీటిని నింపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య నగరిగుట్ట ల్యాబ్ రోటరీ సందర్శించి రికార్డులు పరిశీలించడమైనది ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ హెప్సిభా, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

-ప్రత్యేక అలంకరణలో సాయినాధుడు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 8



పులివెందుల పట్టణంలోని పార్వతల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయి బాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు సందర్శనల కార్యక్రమం

తొండూరు కదిలించే వార్త అక్టోబర్ 8

క్షేత్రస్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని మరింత బలోపేతం చేసే చర్యలలో భాగంగా నేడు తొండూరు మండల పరిధిలో ఒక నెల ఒక నియోజకవర్గం– నాలుగు సందర్శనలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొండూరు మరియు సింహాద్రిపురం మండలాలకు సంబంధించి రెవెన్యూ సమస్యల లో భాగంగా ఆర్ఓఆర్, వెబ్ ల్యాండ్, సరిహద్దు వివాదాలు, కుటుంబ సభ్యుల మధ్య భూ వివాదాలు మరియు ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలకు సంబంధించి పెద్ద సంఖ్యలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అందుతున్న ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతంగా మరియు సమర్థవంతంగా అందించాలని లక్ష్యంతో జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా స్థాయి మరియు నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ అధికారులు పాల్గొంటున్న ఈ కార్యక్రమాలలో తొండూరు గ్రామ పరిధిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన ప్రాంగణము నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందని ఈ కార్యక్రమాలలో ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించి వారి సమస్యలు అభ్యర్థుల వివరాలను తెలియజేసి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

నెలరోజుల్లోనే రూ.50 కోట్ల విలువైన ఆస్తులకు విముక్తి

-ఎమ్మెల్సీ భూమిరెడ్డి చొరవతో 167 మంది బాధితులకు ఊరట

-రెండేళ్లుగా నిలిచిన రిజిస్ట్రేషన్ల సమస్యకు తెర

-దేవాదాయ భూముల బ్లాక్‌లిస్ట్ నుంచి ప్లాట్ల తొలగింపునకు కమిషనర్ ఆదేశాలు



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 08:

వేంపల్లి నాలుగు రోడ్ల కూడలి సమీపంలోని వృషభలేశ్వర దేవస్థాన భూములకు సంబంధించి గత రెండేళ్లుగా కొనసాగుతున్న వివాదానికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి చొరవతో పరిష్కారం లభించింది. అధికారుల పొరపాటు వల్ల బ్లాక్‌లిస్ట్‌లో చేరిన దాదాపు రూ.50 కోట్ల విలువైన 167 ప్లాట్లకు రిజిస్ట్రేషన్ల అడ్డంకులు తొలగిపోనున్నాయి.?1999లో వృషభలేశ్వర దేవస్థాన అధికారులు భూములను 167 ప్లాట్లుగా విభజించి బహిరంగ వేలం ద్వారా విక్రయించారు.అయితే, రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ భూముల సర్వే నంబర్లను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చే క్రమంలో అధికారుల తప్పిదం వల్ల ఈ ప్లాట్లు కూడా నిషేధిత జాబితాలోకి వెళ్లాయి. ఫలితంగా రెండేళ్లుగా క్రయవిక్రయాలు,రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి,ముఖ్యంగా స్థానిక వైశ్య కమ్యూనిటీ వ్యాపారులు,ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.?నెల రోజుల క్రితం బాధితులు పులివెందులలో ఎమ్

విద్యార్థినిలు చదువుతోపాటు ఆర్థిక అవగాహన కార్యక్రమం

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 8





పులివెందుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందుల ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో మనో జ్ టి నీలకంఠన్, ఫార్మర్ ఏజీఎం ఐడిబిఐ, సెబీ ట్రైనర్ విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించేందుకు కళాశాలలో ఆర్థిక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ, పొదుపు, బడ్జెట్ తయారీ, బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, సైబర్ మోసాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్త మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు ఆర్థిక విషయాలపై ప్రాథమిక పరిజ్ఞానం కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు. సంపాదనకు అనుగుణంగా ఖర్చులను నియంత్రించుకోవడం, భవిష్యత్ అవసరాల కోసం పొదుపు చేయడం, అవసరంలేని అప్పులకు దూరంగా ఉండడం వంటి అంశాలను వివరించారు.డిజిటల్ చెల్లింపులు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటిపి పిన్ పాస్‌వర్డ్ బ్యాంక్ ఖాతా వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని,గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయకూడదని తెలిపారు. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తతతో పాటు అనుమానాస్పద లావాదేవీలు జరిగినప్పుడు వెంటనే సంబంధిత బ్యాంకు లేదా అధికారిక సైబర్ క్రైమ్ సేవలను సంప్రదించాలని సూచించారు.విద్యార్థులకు ప్రశ్నోత్తరాల కార్యక్రమం నిర్వహించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పొదుపు ఆర్థిక క్రమశిక్షణ బాధ్యతాయుతమైన ఖర్చు మరియు సురక్షితమైన డిజిటల్ బ్యాంకింగ్ పై అవగాహన పెరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. యు. శ్రీనీత, శివరామిరెడ్డి ఓబుల్ రెడ్డి సుగుణ విజయలక్ష్మి వాణి హేమ లిఖిత ఇతర అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

లోయోలా పాలిటెక్నిక్‌లో మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో క్యాంపస్ నియామకాలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 8





విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో పులివెందులలోని లోయోలా పాలిటెక్నిక్ కళాశాలలో మ్యాజిక్ బస్ సంస్థ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. కళాశాలలోని ఆరు విభాగాలకు చెందిన విద్యార్థులు ఈ నియామక ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు ప్రముఖ కంపెనీల హెచ్.ఆర్. ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులకు తొలుత ఆరు నెలల ఇంటర్న్‌షిప్, అనంతరం వారి ప్రతిభ, పనితీరు ఆధారంగా ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కంపెనీల ప్రతినిధులు ఆఫర్ లెటర్లను అందజేశారు. క్యాంపస్ నియామకాలను నిర్వహించడంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బ్రిట్టో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రముఖ కంపెనీలతో సమన్వయం చేసి ఉపాధి అవకాశాలు కల్పించిన ఆయన కృషిని అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా ఫాదర్ బ్రిట్టో మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు.

చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఘనంగా ఎమ్మెల్యే పులివర్తి నాని వరుణ హోమం, వరుణ జపం

తిరుపతి రూరల్ కదిలించే వార్త 8 అక్టోబర్





చంద్రగిరి పట్టణంలోని శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో వరుణ హోమం, వరుణ జపం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని కి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి వరుణ హోమం, వరుణ జపంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ.. చంద్రగిరి నియోజకవర్గంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వాదం తీసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఈఓ, చైర్మన్, కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి లైన్స్ క్లబ్ ఆఫ్ టౌన్ రాయచోటి ద్వారా రక్తదానం

-లయన్ ఆంజనేయులు రెడ్డి హరినాథ్ రెడ్డి

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 8



రాయచోటి స్థానిక సి. ఆర్ డిగ్రీ కాలేజీ నందు పనిచేయుచున్న నాగార్జునకు ఆపరేషన్ నిమిత్తం రక్తదానం చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ రాయచోటి టౌన్ అధ్యక్షులు ఎస్ ఆంజనేయ రెడ్డి తెలియజేశారు అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి ఎస్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ సి ఆర్ కాలేజీలో వనిచేస్తున్న నాగార్జునకు ఆవరేషన్కు రక్తం అవసరమైందని ఆపదలో ఉన్న సమయంలో రక్తదానం చేయడం జరిగిందని తెలియజేశారు ఆరోగ్యకరంగా ఉన్న వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని తెలియజేశారు అనంతరం దాత లయన్ మనోహర్ రాజు మాట్లాడుతూ మా క్లబ్ ద్వారా చేయుచున్న సేవా కార్యక్రమాలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు అనంతరం మాజీ అధ్యక్షులు లయన్ పి శివారెడ్డి మాట్లాడుతూ రాయచోటిలో ప్రజలకు ఇబ్బంది ఉన్న వారికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో లయన్ మనోహర్ రాజు దీప బ్లడ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది లయన్స్ సభ్యులు పాల్గొన్నారు

వడగండ్ల వానకు నేలకొరిగిన అరటి తోటలు

-అమ్మకానికి సిద్ధమైన సమయంలో ప్రకృతి ప్రకోపం..

-ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ డిమాండ్

వేంపల్లె అక్టోబరు 8 (కదిలించే వార్త):



ఈదురు గాలులు, వడగండ్ల వానకు కడప జిల్లాలో వందలాది ఎకరాల్లో అరటి పంట దెబ్బతింది. చేతికొచ్చిన పంట అమ్మకానికి సిద్ధమైన సమయంలో ప్రకృతి ప్రకోపానికి గురై నేలకొరిగిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వేంపల్లి మండలంలోని తాళ్లపల్లి, కుప్పాలపల్లి, బక్కన్నగారిపల్లి, టీ.వెలంవారిపల్లి ప్రాంతాలతో పాటు లింగాల, తొండూరు మండలాల్లో అరటి తోటలకు భారీ నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. టీ.వెలంవారిపల్లిలో నేలకొరిగిన అరటి తోటలను మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి గురువారం రైతులతో కలిసి పరిశీలించారు. పంట నష్టంపై రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతులు ఎకరాకు రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టి అరటి సాగు చేశారని నాయకులు పేర్కొన్నారు. మరో వారం రోజుల్లో పంటను విక్రయించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ఈదురు గాలులు, వడగండ్ల వానతో అరటి చెట్లు నేలకొరిగాయని తెలిపారు. గెలలు నేలపై పడిపోవడంతో పంటను విక్రయించే పరిస్థితి లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రతి ఎకరాకు కనీసం రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని, పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీని వెంటనే అందించాలని కోరారు. అధికారులు గ్రామాల వారీగా పంట నష్టాన్ని పరిశీలించి అర్హులైన రైతులందరికీ పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, కిసాన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వసుపులేటి బద్రీనాథ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు తొపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, నాయకులు అమర్, ఉత్తన్న, రాజు, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎప్పుడు మూతపడి ఉంటున్న హౌసింగ్ కార్యాలయం

-ఇన్‌చార్జ్ ఏఈ, కంప్యూటర్ ఆపరేటర్‌తో ప్రజలు ఉక్కిరిబిక్కిరి

-రెగ్యులర్ ఏఈని, రెగ్యులర్ కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించాలి:-

సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త అక్టోబర్ 8



బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని హౌసింగ్ కార్యాలయం ఎప్పుడు తెరుస్తారో, ఎప్పుడు మూసి ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొని ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ విమర్శించారు. హౌసింగ్ కార్యాలయంలో రెగ్యులర్ ఏఈ, రెగ్యులర్ కంప్యూటర్ ఆపరేటర్ లేకపోవడంతో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన పనులు, బిల్లులు, రికార్డులు, లబ్ధిదారుల సమస్యలు పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఇన్‌చార్జ్ సిబ్బందితో కార్యాలయ నిర్వహణ సక్రమంగా సాగడం లేదని, చిన్నచిన్న పనుల కోసం కూడా ప్రజలు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. వభుత్వం పేదలకు ఇళ్ల మంజూరు చేసి నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నప్పటికీ, సంబంధిత హౌసింగ్ కార్యాలయంలో సిబ్బంది కొరత కారణంగా లబ్ధిదారులకు సకాలంలో సేవలు అందడం లేదని ఆయన పేర్కొన్నారు. కార్యాలయం నిర్దిష్ట సమయాల్లో తప్పనిసరిగా పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బ్రహ్మంగారిమఠం మండల



హౌసింగ్ కార్యాలయానికి వెంటనే రెగ్యులర్ ఏఈని, రెగ్యులర్ కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించాలని సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.ం

రాజగోపాల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిసి చైతన్య సమితి

-రాష్ట్ర కార్యదర్శి ఆర్ సి మస్తాన్ అధ్యక్షులు మల్లే బాలకృష్ణ

బ్రహ్మంగారి మఠం కదిలించే వార్త అక్టోబర్ 8



బ్రహ్మంగారి మఠం మండలం లోని గుండాపురం గ్రామానికి చెందిన కల్లూరి రాజగోపాల్ అనే వ్యక్తి కూలి పని చేసుకుంటూ జీవన సాగించే అతను గుండె పోటు కారణంగా ఈ మధ్య కాలంలో మరణించడం తెలుసుకున్న బ్రహ్మంగారి మఠం బిసి చైతన్య సమితి సభ్యులు ముందుకు వచ్చి ఆకుటుంబానికి బీసీ సంఘం తరుపున గురువారం నాడు ఆర్థిక సహాయం అందించారు. ఈ కుటుంబానికి ఆర్థిక సహాయం ఆర్ సి మస్తాన్ 5000,మల్లె బాలకృష్ణ 2000,కలగొట్ల శ్రీనివాసులు 2000,యర్రనాగు ఓబయ్య 2000,సారె రామానాయుడు 1000,పెరుగు సుధాకర్ 1000,కన్నెబోయిన శ్రీనివాసులు 1000,దుగ్గినేని పుల్లయ్య 1000,బత్తల నరసింహరావు 1000,బండారు రవి 1000,బిసి ల తరుపున 1000,చిలమల సిద్దయ్య 1000,కురాకు సుబ్బరాయుడు 500,మల్లె వెంకటరమణ 500,గంపా నాగరాజు 500. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి ఆర్ సి మస్తాన్ ,మండల అధ్యక్షులు మల్లే బాలకృష్ణ, బ్రహ్మంగారి మఠం మండల బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు సారె రామానాయుడు,ప్రధాన కార్యదర్శి ఆదిబోయన గురయ్య,ఉపాధ్యక్షులు చిలమల సిద్దయ్య,కోశాధికారి రెడ్లదిన్నె సురేంద్ర,ఎగ్జిక్యూటివ్ మెంబర్లు కురాకు సుబ్బరాయుడు, కత్తి శివరామ్, స్థానికులు పోతులూరయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

రాయచోటికి శాశ్వత తాగునీటి భరోసా

-రూ.2,370 కోట్ల సమగ్ర ప్రాజెక్టు..

-నిలిచిపోయిన పనుల పునరుద్ధరణకు మరో రూ.28.78 కోట్లు

-887 ఆవాసాలు.. 2.24 లక్షల మందికి ప్రయోజనం -- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, కదిలించే వార్త అక్టోబర్ 8:



రాయచోటి నియోజకవర్గ ప్రజలకు శాశ్వత తాగునీటి భరోసా కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. రాయచోటి ప్రాంతంలో తాగునీటి మౌలిక వసతులను సమూలంగా బలోపేతం చేసేందుకు ఒకవైపు రూ.2,370 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర తాగునీటి సరఫరా ప్రాజెక్టు పనులు కొనసాగుతుండగా, మరోవైపు జల్ జీవన్ మిషన్ 2.0లో రూ.28.78 కోట్లతో 49 తాగునీటి పథకాలను పునరుద్ధరిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ రెండు కార్యక్రమాల ద్వారా రాయచోటి నియోజకవర్గంలోని వందలాది ఆవాసాలకు, లక్షలాది మంది ప్రజలకు తాగునీటి సౌకర్యం మరింత మెరుగవడనుంది. ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందించడంతో పాటు, భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత తాగునీటి మౌలిక వసతులను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

-రూ.2,370 కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టు

జల్ జీవన్ మిషన్‌లో భాగంగా చేపడుతున్న పశ్చిమ చిత్తూరు ప్రాంత సమగ్ర తాగునీటి సరఫరా ప్రాజెక్టులో రాయచోటి సెగ్మెంట్‌కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించారు. రాయచోటి సెగ్మెంట్ ఫేజ్--xలో 6 మండలాల పరిధిలోని 887 ఆవాసాలకు తాగునీటి సదుపాయం కల్పించనున్నారు. 2027 నాటికి సుమారు 2.24 లక్షల జనాభాకు, 2057 నాటికి 2.64 లక్షల జనాభాకు తాగునీటి అవసరాలను తీర్చేలా ప్రాజెక్టును రూపొందించారు. మొత్తం 37,781 కుటుంబాలకు తాగునీటి సౌకర్యం కల్పించేలా ప్రణాళిక రూపొందించారు. వెలిగల్లు జలాశయం నుంచి 0.327 టీఎంసీల నీటిని తీసుకుని, 26 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన నీటి శుద్ధి కేంద్రం ద్వారా శుద్ధి చేసి ప్రజలకు సరఫరా చేయనున్నారు. ఇందులో భాగంగా ఇంటేక్ వెల్, క్లియర్ వాటర్ సంపులు, ఓహెచ్‌బీఆర్‌లు, బీపీటీలు, ఓహెచ్‌ఎస్‌ఆర్‌లు, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్లను ఏర్పాటు చేస్తున్నారు.

-పనులు వేగంగా.. 156.73 కిలోమీటర్ల పైప్‌లైన్ పూర్తి

రూ.2,370 కోట్ల అంచనా వ్యయం కలిగిన ఈ ప్రాజెక్టుకు రూ.1,939.42 కోట్ల ఒప్పంద విలువ ఉంది. 2025 ఏప్రిల్ 7న ఒప్పందం కుదరగా, 2027 అక్టోబర్ 6 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొత్తం 563 నిర్మాణాల్లో 33 పూర్తికాగా, 193 నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయి. పైప్‌లైన్ పనుల్లో భాగంగా 4,05,110 మీటర్లకు ఆమోదం లభించగా, 2,66,508 మీటర్ల పైప్‌లైన్ సేకరణ పూర్తయింది. ఇప్పటివరకు 1,56,726 మీటర్ల పైప్‌లైన్ పనులు పూర్తయ్యాయి.

-49 పథకాలతో నిలిచిపోయిన పనులకు పునరుజ్జీవం

గతంలో నిలిచిపోయిన తాగునీటి పనులను పునఃప్రారంభించేందుకు ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ 2.0లో ప్రత్యేక చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 13,252 తాగునీటి పనులను రూ.4,053.85 కోట్లతో పునరుద్ధరించేందుకు ఆమోదం లభించగా, రాయచోటి నియోజకవర్గంలో 34 గ్రామాల్లో 49 xవీxూ తాగునీటి పథకాలను పునరుద్ధరిస్తున్నారు. ఈ పనులకు మొత్తం రూ.28.78 కోట్ల అంచనా వ్యయం కాగా, 499 ఆవాసాలకు ప్రయోజనం చేకూరనుంది. ాయచోటి మండలంలో రూ.3.51 కోట్లతో 16 పథకాలు, రామాపురంలో రూ.1.52 కోట్లతో 14 పథకాలు, సంబేపల్లిలో రూ.23.13 కోట్లతో 6 పథకాలు, చిన్నమండెంలో రూ.5.01 లక్షలతో 5 పథకాలు, గాలివీడులో రూ.50.89 లక్షలతో 6 పథకాలు, లక్కిరెడ్డిపల్లిలో రూ.7.03 లక్షలతో 2 పథకాలను చేపడుతున్నారు. రాయచోటి ప్రజల నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం!... రాయచోటి నియోజకవర్గంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే తన ప్రధాన లక్ష్యాల్లో ఒకటని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి నీరు.. ప్రతి ఆవాసానికి కుళాయి.. ప్రతి కుటుంబానికి సురక్షితమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ సంకల్పం. గతంలో నిలిచిపోయిన పనులను పునరుద్ధరించడంతో పాటు, భవిష్యత్ అవసరాలను తీర్చేలా భారీ సమగ్ర తాగునీటి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నాం. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు పూర్తి స్థాయిలో తాగునీటి సౌకర్యాన్ని అందిస్తాం అని మంత్రి స్పష్టం చేశారు. రాయచోటి ప్రజల చిరకాల తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా జల్ జీవన్ మిషన్ ద్వారా చేపడుతున్న ఈ కార్యక్రమాలు చరిత్రలో కీలక మైలురాళ్లుగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు.

దసరా ఉత్సవాలకి ఎంపీ అవినాష్ రెడ్డికి ఆహ్వానం

-స్థానిక సంస్థల ఎన్నికల విజయమే మన ముందున్న లక్ష్యం

-కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేసిన ఎంపీ అవినాష్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 8





రానున్న దసరా ఉత్సవాలకి హాజరుకావాలని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డికి ప్రొద్దుటూరు మరియు పులివెందుల ఆర్యవైశ్యులు ఆహ్వానం అందించారు. గురువారం పులివెందులలోని తన స్వగృహం నందు నిర్వహించినటువంటి ప్రజా దర్బార్ కార్యక్రమాలలో ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజలతో మమేకమై వాళ్ళు సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు అదే విధంగా రానున్న దసరా ఉత్సవాలకి హాజరుకావాలని ప్రొద్దుటూరు అమ్మవారి శాల దసరా ఉత్సవాల కమిటీ మెంబర్లు అదేవిధంగా పులివెందుల ఆవోవ సభ్యులు అవినాష్ రెడ్డికి ఆహ్వానం అందించగా తప్పక హాజరవుతానని హామీ ఇచ్చారు. అనంతరం పులివెందులలోని వైయస్సార్ ఆడిటోరియం నందు స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని స్థానిక నేతలతో రానున్న స్థానిక సంస్థల విజయానికి సంబంధించి కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలని, అధికార యంత్రాంగాన్ని అదుపులో పెట్టుకుని ప్రభుత్వం చేపట్టే అక్రమ వద్ధతులను అడ్డుకొని విజయమే లక్ష్యంగా ముందుకెళ్లాలని పార్టీ అన్ని విధాలుగా అండదండలు అందిస్తుందని పార్టీ శ్రేణులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల నేతలు కార్యకర్తలు మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా దృష్టి సంరక్షణపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ

పులివెందుల,కదిలించే వార్త అక్టోబర్ 8:-





ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి అధ్యక్షతన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో దృష్టి సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కంటి ఆరోగ్యం ప్రతి వ్యక్తికి అత్యంత ముఖ్యమని, ఆధునిక జీవనశైలిలో మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ల వినియోగం పెరిగిన నేపథ్యంలో కంటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల స్థాయిలో దృష్టి లోపాలను గుర్తించి తగిన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి మాట్లాడుతూ మంచి దృష్టి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో అవసరమని, కంటి సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా నేత్రదాన అవగాహన, నేత్ర సేకరణ కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో దృష్టి సంరక్షణపై చైతన్యం తీసుకువస్తున్నామని తెలిపారు. "నేత్రదానం చేద్దాం -- అంధులకు ఈ ప్రపంచాన్ని చూపిద్దాం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సేవాసమితి సభ్యులతో కలిసి దృష్టి సంరక్షణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు కంటి ఆరోగ్యం ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఆర్ఏజే మీడియా సెక్రటరీగా విమన్ కుమార్ నియామకం

-హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తా

-మానవ హక్కుల పరిరక్షణకు నియోజకవర్గ స్థాయిలో నిరంతరం శ్రమిస్తా

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 8



హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ (హెచ్ఆర్ఏజే) పులివెందుల నియోజకవర్గ మీడియా సెక్రటరీగా బోనాల విమన్ కుమార్ నియామకమయ్యారు. ఈ మేరకు 'హెచ్ఆర్ఏజే' జాతీయ అధ్యక్షుడు నందం నరసింహారావు ఆదేశాల మేరకు, కడప జిల్లా అధ్యక్షుడు మేకల ముని యాదవ్, గురువారం విమన్ కుమార్‌కు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా విమన్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షుడు నందం నరసింహారావుకు,జిల్లా అధ్యక్షుడు మేకల మునియాదవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించే హక్కును కలిగి ఉన్నారని, ఇతరుల హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణకు నియోజకవర్గ స్థాయిలో నిరంతరం శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు.

సీఎస్ఈ ఉత్సవం "సర్వజ్ఞ 2K26" ప్రారంభం



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 8:

జేఎన్‌టీయూఏ ఇంజినీరింగ్ కళాశాల, పులివెందులలోని సీఎస్ఈ విభాగం నిర్వహిస్తున్న సాంకేతిక ఉత్సవం "సర్వజ్ఞ 2K26" ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. జేఎన్‌టీయూ అనంతపురం ఉపకులపతి ప్రొఫెసర్ హెచ్. సుదర్శనరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. విష్ణువర్ధన్ అధ్యక్షత వహించగా, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శేష మహేశ్వరమ్మ పాల్గొన్నారు, కన్వీనర్ గా సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఎన్. జెస్సికా సరిత, సహ-కన్వీనర్లుగా డాక్టర్ ఎన్. రాధాకృష్ణ, డాక్టర్ జి. మురళి, ఫెస్ట్ కోఆర్డినేటర్లుగా డాక్టర్ సి. ప్రభావతి, ఎం. నాగ శేషుడు వ్యవహరిస్తున్నారు. ఉపకులపతి మాట్లాడుతూ, ఏఐ వల్ల ఉద్యోగాలు పోవని, కొత్త ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ యువ ఇంజినీర్లకు మంచి అవకాశాలు కల్పిస్తాయని, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రంలో రూ. 25 లక్షల కోట్ల పెట్టుబడులను ప్రకటించారని తెలిపారు. డాక్టర్ జి. మురళి నేతృత్వంలో విద్యార్థులు రూపొందించిన హోస్టల్ భద్రత యాప్ ను అతిథులు ప్రశంసించారు. కళాశాల ప్రతిభతో విద్యార్థులు విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతారని, రాబోయే 2--3 ఏళ్లలో స్టార్టప్‌లు స్థాపించాలని ఆయన ప్రోత్సహించారు.

విద్యార్థుల సమస్యలపై ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం

వేముల కదిలించే వార్త అక్టోబర్ 8



వేముల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఐటీఐ కళాశాల సమీపంలో ప్రత్యేక బస్‌స్టాపింగ్ తో పాటు బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతూ టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి పులివెందుల ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేముల మండల కేంద్రానికి సుమారు కిలోమీటరు దూరంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటీఐ కళాశాలల్లో వందలాది మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. వివిధ గ్రామాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో కళాశాలలకు వచ్చే విద్యార్థులు ప్రత్యేక బస్‌స్టాప్ లేకపోవడంతో మండల కేంద్రంలోనే దిగి, అక్కడి నుంచి సుమారు కిలోమీటరు దూరం నడిచి కళాశాలలకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. దీంతో ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎండ, వర్షం సమయంలో వారి అవస్థలు మరింత పెరుగుతున్నాయని చెప్పారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కళాశాలల సమీపంలో ప్రత్యేక బస్‌స్టాప్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రయాణికులు, విద్యార్థులు వేచి ఉండేందుకు బస్‌షెల్టర్ నిర్మించాలని కోరారు. ఆర్టీసీ అధికారులు సమస్యను పరిశీలించి విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కళాశాలల సమీపంలో బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక బస్‌స్టాప్ ఏర్పాటు చేసి బస్‌షెల్టర్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని పార్థసారథి రెడ్డి కోరారు.

చక్రాయపేట కేజీబీవీలో రూ.1.19 కోట్లతో నూతన భవనాలు

-విద్యారంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం: ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి

చక్రాయపేట, (వేంపల్లె)అక్టోబరు 8 (కదిలించే వార్త):





రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి తెలిపారు. చక్రాయపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ప్రాంగణంలో రూ.1.19 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన అదనపు తరగతి గదుల భవనాలను గురువారం ఆయన ప్రారంభించారు.రిబ్బన్ కట్ చేసి భవనాలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్సీ నూతన తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.కేజీబీవీల్లో విద్యనభ్యసిస్తున్న నిరుపేద బాలికలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి, వారు ఉన్నత స్థానాలకు చేరుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. నూతన భవనాలతో విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు.కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ అనురాధ, ఎంపీడీవో శివరెడ్డి, డిప్యూటీ ఎంఆర్ఓ, ఈఈ సంపత్, డీఈ శివప్రసాద్, మహేశ్వర్‌రెడ్డి, ఎంఈవోలు వెంకటసుబ్బయ్య, రవికిరణ్, కేజీబీవీ ప్రిన్సిపాల్ ప్యారి, ఉపాధ్యాయులు శివరెడ్డి, ఏరికలరెడ్డి, సాంబశివరెడ్డి, స్థానిక కూటమి నాయకులు లోమాద భాస్కర్‌రెడ్డి, నరసింహరెడ్డి, రవీంద్రరెడ్డి, వెంకట్రామిరెడ్డి, జీవీ రమణ, మునిరెడ్డి, రేవతిరెడ్డి, రాసుపల్లి శ్రీరామ్‌రెడ్డి, బొజ్జా మైసూరారెడ్డి, తాళ్లపల్లి మహేశ్వర్‌రెడ్డి, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పులివెందుల
పట్టణంలో పోలీసుల రూట్ మార్చ్





పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 8

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు పులివెందుల డి.ఎస్పీ బి. మురళి నాయక్ పర్యవేక్షణలో అర్బన్ సి.ఐ. శ్రీ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలో పోలీసులు రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల పోలీస్ స్టేషన్ కు కేటాయించిన ట్రైనీ కానిస్టేబుళ్లతో కలిసి ఈ రూట్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు పట్టణంలోని ప్రధాన వీధులు, సమస్యాత్మక ప్రాంతాల్లో రూట్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు భద్రతా భరోసా కల్పించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతిభద్రతలను కాపాడేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజలు ఎలాంటి వివాదాలకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసులకు సహకరించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా డయల్ 112కు సమాచారం అందించాలని కోరారు.

వకుళమాత ఆలయ అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి

-తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అర్చక స్వాములు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 8 అక్టోబర్



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వకుళమాత ఆలయంలో విధులు నిర్వహిస్తున్న అర్చక స్వాముల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపిన తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ని అర్చకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి శాలువా కప్పి,వేదాశీర్వచనాలు అందించి,తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా,స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చొరవ చూపినందుకు అర్చక బృందం ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

స్థానిక సంస్థల ఎన్నికల ముందస్తు
ఏర్పాట్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

-రిజర్వేషన్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి ఎన్నికలకు సిద్ధం కావాలి

-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేత



తిరుపతి కలెక్టరేట కదిలించే వార్త అక్టోబర్ 8

తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో స్థానిక ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ లు, సి ఈ ఓ లు, డి పి ఓ లు, మున్సిపల్ కమిషనర్ లను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేత ఆదేశి ంచారు. గురువారం విజయవాడ లోని రాష్ట్ర సచివాలయం నుండి ఆంధ్ర,ప్రదేశ్‌లో స్థానిక సంస్థల గ్రామీణ, పట్టణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు తిరుపతి జిల్లా కలెక్టరేట్ లోని మిని విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ యం.జయకృష్ణ, డి ఆర్ ఓ జి.నరసింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్ళూరు పేట ఆర్ డి ఓ లు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, డిపిఓ సుశీలా దేవి, జెడ్ పి డిప్యూటీ సి ఈ ఓ వెంకట నారాయణ, డిప్యూటీ కలెక్టర్ భరత్ నాయక్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ వెంటనే ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్లు, సీఈఓలు, డీపీఓలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రాబోయే 2--3 రోజుల్లో యూనిట్ వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ ఆలస్యం కారణంగా స్థానిక సంస్థలకు అందాల్సిన ఆర్థిక సంఘం నిధులపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, పట్టణ స్థానిక సంస్థలకు కలిపి సుమారు రూ. 4 వేల కోట్ల వార్షిక నిధులు అందే అవకాశం ఉన్నందున ఎన్నికల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే మొత్తం అధికార యంత్రాంగం రాష్ట్ర ఎన్నికల సంఘం వర్యవేక్షణలోకి వస్తుందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేస్తూ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సాంకేతికత విస్తృతంగా అందుబాటులో ఉన్న నేపథ్యంలో అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అభివృద్ధి కార్యక్రమాలు మరియు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు పారదర్శకంగా అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సూచించారు.

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న
ఎడిపై స్కూల్ పై చర్యలు తీసుకోవాలి:

- ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర అధ్యక్షులు సగిలి రాజేంద్ర ప్రసాద్.



కడప అక్టోబర్ 8 కదిలించే వార్త

చింతకొమ్మ దీన్నే మండల పరిధిలోని ఎడిపై స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుంది. పాఠశాల నిర్వహణ సమయంలో పాఠశాల బిల్డింగ్ పై ఫ్లోర్ నిర్మాణ పనులు చేపడుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఎడిపై స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏ.ఐ.ఎస్.బి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శంశుద్దిన్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర అధ్యక్షులు సగిలి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... చింతకొమ్మ దీన్నే మండల పరిధిలోని ఎడిపై స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుంది. పాఠశాల నిర్వహణ సమయంలో పాఠశాల పై ఫ్లోర్ లో భవన నిర్మాణం చేపడుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారు తెలిపారు. పాఠశాల నిర్వహణ సమయంలో విద్యార్థులు పాఠశాలలో ఉన్న సమయంలో భవన నిర్మాణ పనులు చేపట్టడం ద్వారా ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని వారు ప్రశ్నించారు. పాఠశాల ఏసీ క్యాంపస్ లో నిర్వహిస్తున్నామని చెప్పుతూ ఏసీ స్కూల్ వ్యాన్ లు ఏర్పాటు చేసి విద్యార్థుల నుండి వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తూ అధికారులను, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఎడిపై స్కూల్ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నాయకులు అఖిల్ పాల్గొన్నారు.

అధిక చార్జీలపై తిరుపతి ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక నిఘా.

-బస్టాండ్, రైల్వే స్టేషన్ పరిసరాల్లో తనిఖీలు.పలు వాహనాలు సీజ్.

-ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు పోలీస్--రవాణా శాఖ సంయుక్త అవగాహన.

తిరుపతి రూరల్ కదిలించే వార్త 8 అక్టోబర్



తిరుపతిలో ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి సారించారు. యాత్రికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు, వార్తలు, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాల నేపథ్యంలో అధిక చార్జీల వసూళ్లను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా, తనిఖీలు చేపట్టారు. గత రెండు రోజులుగా బస్టాండ్, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్న వాహనాలను గుర్తించి చర్యలు చేపడుతున్నారు. ఈ తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన పలు ఆటోలు, ట్యాక్సీలను సీజ్ చేసి చర్యలు తీసుకున్నారు. ఇదే క్రమంలో శ్రీనివాసం వద్ద ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లు, వారి యూనియన్ నాయకులతో పోలీస్, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ డీఎస్పీ డి. కొండయ్య నాయుడు, తిరుపతి ఆర్టీవో శ్రీ మురళీమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు భాస్కర్ నాయక్, శ్రీనివాసులు, సుబ్బరామిరెడ్డి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, ట్రాఫిక్ ఎస్ఐ పురుషోత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, తిరువతికి వచ్చే భక్తులు, యాత్రికులతో డ్రైవర్లకే ముందుగా పరిచయం ఏర్పడుతుందని, వారి ప్రవర్తన తిరువతి నగరంపై ప్రజల అభిప్రాయాన్ని ప్రభావితం చేస్తుందని తెలిపారు. అందువల్ల భక్తులు, యాత్రికులతో మర్యాదగా, హుందాగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమంజసమైన చార్జీలు మాత్రమే వసూలు చేయాలని సూచించారు. అదేవిధంగా ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరించాలని కోరారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సురక్షితమైన, నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అధిక చార్జీలు వసూలు చేయడం, ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం లేదా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలకు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ డీఎస్పీ శ్రీ డి. కొండయ్య నాయుడు, ఆర్టీవో మురళీమోహన్ స్పష్టం చేశారు. ప్రయాణ చార్జీల విషయంలో డ్రైవర్లు, యూనియన్ నాయకులు అందరికీ ఆమోదయోగ్యమైన ప్రతిపాదనతో ముందుకు వస్తే, జిల్లాస్థాయి ఉన్నతాధికారులతో సంప్రదించి తగిన నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లు, యూనియన్ నాయకులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి నిబంధనల పరిధిలో తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. తిరుపతికి వచ్చే ప్రతి భక్తునికి సురక్షితమైన, మర్యాదపూర్వకమైన, సమంజసమైన ప్రయాణ సేవలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

ప్రసాద్ పథకంతో ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధికి పెద్దపీట

-పుణ్యక్షేత్రాల్లో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం

-భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

వేంపల్లె అక్టోబరు 8 (కదిలించే వార్త):



భారతదేశంలోని ఆధ్యాత్మిక, పుణ్యక్షేత్రాలు, చారిత్రక వారసత్వ ప్రాంతాలను ఆధునిక పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ తెలిపారు. గురువారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ప్రసాద్ వధకం ద్వారా దేశవ్యాప్తంగా పుణ్యక్షేత్రాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు.2014--15లో ప్రారంభమైన ప్రసాద్ పథకం ద్వారా యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. పరిశుభ్రత, భద్రతతో పాటు రహదారులు, చివరి మైలు కనెక్టివిటీ, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, సమాచార కేంద్రాలు, వేచి ఉండే ప్రదేశాలు, లైటింగ్, నిఘా కెమెరాలు వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు.ప్రసాద్ పథకం కింద దేశవ్యాప్తంగా 54 ప్రాజెక్టులకు రూ.1,726.74 కోట్ల మేర ఆమోదం లభించిందని హరిప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ పుణ్యక్షేత్రాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. అమరావతి, శ్రీశైలం, సింహాచలం తదితర ముఖ్యమైన ఆధ్యాత్మిక ప్రాంతాల్లో అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టినట్లు చెప్పారు. అన్నవరం ఆలయ పట్టణంలో యాత్రికుల సౌకర్యాల అభివృద్ధికి రూ. 25. 33 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి వల్ల భక్తులకు సౌకర్యాలు పెరగడంతో పాటు స్థానికంగా వ్యాపకం, చిన్న వ్యాపారాలు, హస్తకళలు, రవాణా, ఆతిథ్య రంగాలకు ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. తద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. భారతదేశ ఆధ్యాత్మిక సంపదను ఆధునిక వర్యాటక మౌలిక వసతులతో అనుసంధానిస్తూ వారసత్వ పరిరక్షణ--పర్యాటక అభివృద్ధి--స్థానిక ఉపాధి అనే మూడు అంశాలను ఒకే దిశలో తీసుకెళ్లే ప్రయత్నంగా ప్రసాద్ పథకం నిలుస్తోందని గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రంగారెడ్డి, ఎస్సీ మోర్చా సీనియర్ నాయకుడు ముద్ది శివకృష్ణ, సురేష్, దశరథ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్

-సిటిజన్ ఫోరం

కడప, అక్టోబర్ 8: కదిలించే వార్త



ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న నిర్వహించనున్న నిరసన ధర్నాను జయప్రదం చేయాలని సిటిజన్స్ ఫోరం నాయకులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం కడపలోని సిటిజన్స్ ఫోరం జిల్లా కార్యాలయంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఓటు మనది.. దేశం మనది.. రాజ్యాంగం మనది.. పెత్తనం ఎవరిది?" అంటూ ప్రశ్నించారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషనర్ల నియామక వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా మార్పులు చేయడం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విఘాతం కలిగించే చర్యలని విమర్శించారు. ఎన్నికలు ప్రభుత్వ జోక్యం లేకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ నెల 10న జరిగే నిరసన ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సీపీఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి, లెనిన్ ప్రసాద్, మండలం ప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, మల్లెల భాస్కర్, శివరాం, కామనూరు శ్రీనివాసులురెడ్డి, రామ్మోహన్, బాలోత్సవం నాయకులు రాహుల్, సరస్వతి, అరుణ, నిర్మల, రఘు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి: ఇండియా కూటమి

కడప, అక్టోబర్ 8: కదిలించే వార్త



"సేవ్ డెమోక్రసీ--ఓట్ బచావో--దేశ్ బచావో" నినాదంతో ఇండియా కూటమి ఆధ్వర్యంలో గురువారం కడపలో భారీ ర్యాలీ నిర్వహించారు. డీసీసీ కార్యాలయం నుంచి నూతన కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఇండియా కూటమి వైఎస్సార్ కడప జిల్లా కన్వీనర్ ఎన్.డి. విజయజ్యోతి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఫిర్యాదులు వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణలో అధికారులు నిష్పాక్షికంగా, పారదర్శకంగా వ్యవహరించి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు డాక్టర్ బేరి శ్రీనివాసులు, లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు దేవర కృష్ణ, సీపీఐ నగర కార్యదర్శి శివ తదితరులు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో అనుమానాలకు తావులేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ బీజేపీకి పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వచ్చాయని, ఆయన వెంటనే పదవికి రాజీనామా చేయాలని ఇండియా కూటమి నాయకులు డిమాండ్ చేశారు.ర్యాలీ అనంతరం జాతీయగీతాన్ని ఆలపించి, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 326ను కార్యకర్తలతో చదివించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, ఆమ్ ఆద్మీ పార్టీ, లోక్‌సత్తా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టాఫ్ నర్సుల ఉద్యమానికి పి ఎస్ యు సంపూర్ణ మద్దతు

-ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం కల్పించాలి: పి ఎన్ యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు

కడప అక్టోబర్ 8 కదిలించే వార్త



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు తమ న్యాయమైన హక్కులు, ఉద్యోగ భద్రత, వేతన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఉద్యమానికి ప్రగతిశీల విద్యార్థి సంఘం (పీఎస్ యు) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని రాష్ట్ర కార్యదర్శి కె. సుబ్బరాయుడు తెలిపారు.కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ తమ కుటుంబాలను సైతం వక్కనపెట్టి రోగులకు సేవలందించిన నర్సుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అన్యాయమన్నారు. స్టాఫ్ నర్సులను రెగ్యులరైజ్ చేయడంతో పాటు 100 శాతం గ్రాస్ జీతం, ?50,000 ప్రమాద భత్యం, ఈపిఎఫ్ , పూర్తి జీతంతో మెడికల్ లీవ్, హెల్త్ కార్డులు, రిక్రూట్‌మెంట్, మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, పని ప్రదేశంలో రక్షణ కల్పించాలని కోరారు. కడప రిమ్స్‌లో నర్సులు చేపట్టిన ఉద్యమంపై ప్రభుత్వం వెంటనే స్పందించి, వారితో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నర్సుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పి ఎస్ యు విద్యార్థులు, యువజనులు అండగా ఉంటారని, ప్రభుత్వం స్పందించకపోతే నర్సులతో కలిసి ఉద్యమం చేపడతామని సుబ్బరాయుడు తెలిపారు. సమావేశంలో నాయకులు గోపి, హరి పాల్గొన్నారు.

భారత ప్రజాస్వామ్యానికి చీకటి రోజు

-ఢిల్లీలో ఇండియా కూటమి నేతలపై పోలీసుల దాడిని ఖండిస్తూ కడపలో కాంగ్రెస్ నిరసన

కడప, అక్టోబర్ 8, కదిలించే వార్త

2026: ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ఎంపీలపై జరిగిన పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తూ కడప నగరంలోని ఇందిరా సర్కిల్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా విజయ జ్యోతి మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్య చరిత్రలో బుధవారం రోజు ఒక నల్లరోజు అని అన్నారు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, రాజ్యాంగబద్ధతను కాపాడాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి ఎంపీలు శాంతియుతంగా జంతర్ మంతర్ వైపు వెళ్తుండగా పోలీసులు అడ్డుకోవడం, బలప్రయోగానికి పాల్పడటం దురదృష్టకరమన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా సీనియర్ నాయకులు, ఎంపీలపై పోలీసుల దురుసు ప్రవర్తన, లాఠీచార్జి ప్రజాస్వామ్యానికి అవమానమని పేర్కొన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కులపై దాడి అని అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసి, ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు పారదర్శకత, జవాబుదారీతనం అవసరమని విజయ జ్యోతి డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థ సమగ్రతను కాపాడే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు బండి జకరయ్య, ఇర్ఫాన్ బాషా, ధ్రువ కుమార్ రెడ్డి, కేకేసీ జిల్లా చైర్మన్ దాసరి శ్రీనివాసులు తదితర కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల



ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంపై ఆశాల సమర శంఖం

-ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య

కడప అక్టోబర్ 8 కదిలించే వార్త

ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రాట్యుటీ సీలింగ్ తొలగించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు. కడపలోని పాత రిమ్స్ బీసీ భవన్‌లో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కడప, కర్నూలు, అనంతపురం ఉమ్మడి జిల్లాల ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు రెండేళ్లుగా దశలవారీగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస ఎ తనాలు, జాతీయ, పండుగ సెలవులు, క్యాజువల్ సెలవులు, ఇతర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి జే. రాజారెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన ఆశా కార్యకర్తలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశాలపై సంబంధం లేని పనులను బలవంతంగా చేయిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆశా కార్యకర్తలను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హత కలిగిన వారికి రెండో ఏఎన్ఎంలుగా పదోన్నతి కల్పించాలని, 2019 నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలను పెంచాలని నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వంపై ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సదస్సులో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్, నాయకులు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు, పెద్ద సంఖ్యలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



పోస్టల్ కాలనీ వీ డబ్ల్యు .సి .లో పోషణ మాసం కార్యక్రమం

తిరుపతి రూరల్ కదిలించే వార్త 8 అక్టోబర్

తిరుపతిలో పోస్టల్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం పోస్టల్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో 9వ రాష్ట్రీయ పోషణ మాసం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎన్ వి. యూనివర్సిటీ రెక్టారు డాక్టర్ చెంద్రాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని గర్భవతులు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి వారు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు ఆరోగ్యవంతమైన శిశువులే రేపటి పౌరులు కావున ఆరోగ్యవంతమైన శిశువులను జన్మించే విధంగా గర్భవతులు జాగ్రత్తలు తీసుకోవాలని మంచి పౌష్టికాహారం తీసుకుని హెచ్ బి 12 గ్రాములు ఉండేవిధంగా ప్రతి గర్భవతి జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు ఈ కార్యక్రమంలోడాక్టర్ రమణయ్య, డి హేమ కుమార్ , ఏ యశ్వంత్ రెడ్డి, పి ఆనంద్ , ఎస్ శ్రీనివాసులు, ఈ ఏడుకొండల మరియు సి డి పి ఓ సుధారాణి , సూపర్వైజర్లు హేమావతి, మాధురి, శ్రీదేవి. మరియు విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ --టాటా ట్రస్ట్ తరుపున .పీ వి వరలక్ష్మి, ఏ ఎన్ ఎం లుఅంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణీలు మరియు బాలింతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2026 పోషణ మాసం థీమ్ మన అంగన్‌వాడీ -- మన బాధ్యత గురించి పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషణ, ఆరోగ్యం, శిశు సంరక్షణ మరియు ప్రారంభ బాల్య అభివృద్ధి సేవల్లో కుటుంబం మరియు సమాజం భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని వివరించారు.

-గర్భిణీలు మరియు బాలింతలకు అవగాహన

గర్భిణీలు మరియు బాలింతలకు సమతుల్య ఆహారం, వైవిధ్యమైన ఆహారం తగినంత ప్రోటీన్ తీసుకోవడం, ఐరన్--ఫోలిక్ యాసిడ్ వినియోగం, తల్లి ఆరోగ్యం మరియు శిశు ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. అలాగే ప్రసవం తర్వాత శిశువుకు తల్లిపాలు ఇవ్వడం, తల్లిపాల ప్రాముఖ్యత, సరైన శిశు మరియు బాలల పోషణ, కుటుంబంలో పోషకాహారపు అలవాట్లను పెంపొందించడం వంటి అంశాలపై వివరించారు.

-అంగన్‌వాడీ--ఆరోగ్య శాఖ సమన్వయం

ూచీవీ, మీూూ మరియు AWWలు సమన్వయంతో గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు అందిస్తున్న ఆరోగ్యం, పోషణ మరియు శిశు సంరక్షణ సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రం కేవలం ఆహారం అందించే కేంద్రం మాత్రమే కాకుండా, పోషణ, ఆరోగ్యం, ప్రారంభ బాల్య సంరక్షణ మరియు అభివృద్ధికి ముఖ్యమైన కేంద్రంగా పనిచేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా "మన అంగన్‌వాడీ -- మన బాధ్యత" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, గర్భిణీలు, బాలింతలు మరియు కుటుంబ సభ్యుల్లో మాతా--శిశు పోషణ, ఆరోగ్యం మరియు ఆరోగ్యకరమైన

ఆహారపు అలవాట్లపై అవగాహన పెంపొందించడం జరిగింది. అదేవిధంగా 30 మంది గర్భవతులకి శ్రీమంతం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందరూ సమక్షంలో పసుపు కుంకుమలతో మరియు అక్షంతలతో ఆశీర్వదించడం జరిగింది దాంతోపాటు గర్భవతులు కూడా వారి యొక్క అనుభవాలను అంగన్వాడీ సేవలు ఏ విధంగా అందుతున్నాయి అని కూడా మాట్లాడటం జరిగింది మొత్తం కార్యక్రమంలో సి డి పి ఓ మరియు ఇతర కార్యకర్తలు మాట్లాడుతూ మంచి పోషక ఆహారాన్ని తీసుకోవాలి మరియు ఎస్టీ పర్సంటేజ్ 12 నుండి 13 % ఉండాలని తెలియజేశారు ఈ విధంగా ప్రతి ఒక్కరూ చాలా మంచి సందేశాలని గర్భవతులకు మరియు వారి భర్తలకు కూడా మంచి సమాచారాన్ని అందించడం జరిగింది

నారాయణపురంలో దీర్ఘకాలిక డ్రైనేజీ సమస్యకు పరిష్కారం.

-ఆక్రమణల తొలగింపు, డ్రైనేజీ కాలువల పునరుద్ధరణకు చర్యలు.


తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 8 అక్టోబర్

తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని 3వ వార్డు నారాయణపురం ప్రాంతంలో దీర్ఘకాలంగా నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ ఆధ్వర్యంలో సమగ్ర చర్యలు చేపడుతున్నారు. నారాయణపురంలోని ఖాళీ స్థలంలో మురుగునీరు, వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి, స్థానిక ప్రజలు చాలాకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్థానిక ప్రజల నుంచి వలుమార్లు ఫిర్యాదులు అందడంతో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు ప్రారంభించారు. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో డ్రైనేజీ కాలువల్లో నీరు సజావుగా ప్రవహించేలా కాలువల్లో పేరుకుపోయిన వూడిక, చెత్తాచెదారాన్ని తొలగించడం అత్యవసరంగా చేపట్టబడుతోంది. అయితే డ్రైనేజీ కాలువలపై అనధికారికంగా ఏర్పాటు చేసిన వండ్ల దుకాణాలు, అల్పాహార దుకాణాలు, మటన్ మార్కెట్ తదితర వ్యాపార కార్యకలాపాల కారణంగా కాలువల్లోకి చేరి వూడిక, మురుగును తొలగించేందుకు అవకాశం లేకుండా పోయింది. ఫలితంగా వర్షపు నీరు, మురుగునీరు కాలువల్లో సజావుగా ప్రవహించకుండా సమీపంలోని ఖాళీ స్థలాల్లోకి చేరి నిలిచిపోతున్న వరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో సంబంధిత వ్యాపారులతో అధికారులు సంప్రదించి, వారి సహకారంతో టౌన్ ప్లానింగ్ మరియు పోలీసు శాఖల సమన్వయంతో డ్రైనేజీ కాలువలపై ఉన్న అనధికారిక ఆక్రమణలను తొలగించే చర్యలు చేపట్టారు. తద్వారా డ్రైనేజీ కాలువలకు వూర్తిస్థాయి ప్రావ్యత కల్పించి, వూడిక మరియు మురుగును తొలగించి, వర్షపు నీరు మరియు మురుగునీరు ఎలాంటి ఆటంకం లేకుండా సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా నారాయణపురంలోని సుమారు 16.96 ఎకరాల స్థలంలో పేరుకుపోయిన చెత్తాచెదారం వూర్తిగా తొలగించడంతో పాటు, అవసరమైన చెట్ల తొలగింపు, స్థలాన్ని చదును చేసే వనులు కూడా చేపట్టడం జరిగింది. దీర్ఘకాలంగా పరిష్కారం కాని డ్రైనేజీ సమస్యను కేవలం తాత్కాలిక చర్యలతో కాకుండా, శాశ్వత పరిష్కారం దిశగా తిరువతి నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ పర్యవేక్షణలో సమగ్ర చర్యలు చేపడుతున్నారు. నగరంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, వర్షపు నీరు నిల్వ కాకుండా, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా వనిచేసేలా అవసరమైన అన్ని చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. నారాయణపురం



ప్రాంతాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు, స్థానిక ప్రజలకు దీర్ఘకాలికంగా ఇబ్బంది కలిగిస్తున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడమే నగర పాలక సంస్థ ప్రధాన లక్ష్యంగా చర్యలు చేపడుతోంది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, ఇంచార్జి డిసిపీ మూర్తి, ఏసీపీ పార్వతి ప్రియ తదితరులు ఉన్నారు.

ఆపదలో ఉన్నవాడికి ఆత్మీయ చేయూత





-ఇంటింటికీ వెళ్లి సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన జ్యోతుల నవీన్

-5 గ్రామాల్లో 7 మంబికి రూ.1.77 లక్షల ఆర్థిక భరోసా

కిర్లంపూడి,అక్టోబర్ 8 (కదిలించే వార్త) :

కిర్లంపూడి మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం హృదయాన్ని తాకేలా సాగింది. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ బాధితుల ఇళ్లకు స్వయంగా వెళ్లి చెక్కులను అందజేసి వారి యోగక్షేమాలు, ఆరోగ్య వివరాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. మండలంలోని బూరుగుపూడి గ్రామంలో ఒకరికి రూ.38,879, సోమవారం గ్రామంలో ఒకరికి రూ.20,795, సోమరాయిపేట గ్రామంలో ఒకరికి రూ.31,085, జగపతినగరంలో ఇద్దరికి రూ.46,112, సింహాద్రిపురంలో ఇద్దరికి రూ.40,544 చొప్పున మొత్తం ఐదు గ్రామాలకు చెందిన 7 మంది లబ్ధిదారులకు కలిపి రూ.1,77,433 విలువైన చెక్కులను వంపిణీ చేశారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ అనారోగ్యం ఎవరికీ చెప్పి రాదని, అలాంటి కష్ట సమయంలో ప్రభుత్వం అండగా ఉండాలని, అదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పేదవాడి కంట కన్నీరు తుడిచేందుకే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రతి అర్హుడిని ఆదుకుంటున్నామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజలకు రెట్టింపు భరోసా కల్పిస్తున్నామని, ముఖ్యంగా జగ్గంపేట నియోజకవర్గ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఒక్క అర్హుడు కూడా సహాయానికి దూరం కాకూడదనే లక్ష్యంతో పని చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల ఇంటి తలుపు తట్టి మరీ సహాయం అందించడమే తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో చదరం చంటిబాబు, తూము కుమార్, అనుకూల శ్రీకాంత్, కుంచె తాతాజీ, పాఠం శెట్టి మురళీకృష్ణ, కుర్ల చినబాబు, కాళ్ల వెంకటేష్,టిడిపి జనసేన బిజెపి ఓటమి నాయకులు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ం

ప్రాణాలను కాపాడే వైద్యం
ఆర్థిక ఇబ్బందులతో ఆగకూడదు

-కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్

-గోకవరం మండలంలో రూ.10.80 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

-19 మంది బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం



గోకవరం,అక్టోబర్ 9 (కదిలించే వార్త) :

అనారోగ్యంతో చికిత్స పొందిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. ప్రాణాలను కాపాడే వైద్యం కేవలం ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆగిపోకూడదనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం వని చేస్తోందని స్పష్టం చేశారు.గురువారం గోకవరం మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన బాధితులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. మండలానికి చెందిన 19 మంది బాధితులకు మొత్తం రూ.10,80,300 విలువైన చెక్కులను అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య చికిత్సల కోసం వేలకు వేలు ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందే సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, చికిత్స కోసం చేసిన ఖర్చులో కొంత మొత్తం తిరిగి రావడం వల్ల బాధిత కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయనిధి అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న బాధితులు ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము, జగ్గంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జనపరెడ్డి బాబు, గోకవరం మండల కన్వీనర్ పిల్ల చంటిబాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, పాలూరి బోసిబాబు, దాసరి సీతారామకృష్ణ, కోర్పు సాయితేజ, జాస్తి వసంత్, బుర్రి సత్తిబాబు , తూము కుమార్, క్లస్టర్ ఇంచార్జులు బద్దిరెడ్డి బాబి, పురంశెట్టి శివాజీ, మండల ప్రధాన కార్యదర్శి భరత్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో 'జనరేటివ్ ఏఐ"గూగుల్ క్లౌడ్
కంప్యూటింగ్ ఫౌండేషన్స్'పై హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్

గండేపల్లి అక్టోబర్ 8 (కదిలించే వార్త)




ఆదిత్య యూనివర్సిటీ ఈ.సి.ఇ. విభాగం ఆధ్వర్యంలో బీటెక్ మూడవ సెమిస్టర్ విద్యార్థుల కోసం "జనరేటివ్ ఏఐ' మరియు 'గూగుల్ క్లౌడ్ కంప్యూటింగ్ ఫౌండేషన్స్' అనే అంశాలపై రెండు రోజుల చొప్పున హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌లను విజయవంతంగా నిర్వహించారు.విద్యార్థులు ఆధునిక సాంకేతిక లపై అవగాహన పెంపొందించడం తో పాటు, జనరేటివ్ ఏఐ మరియు క్లౌడ్ కంప్యూటింగ్ సాధనాలను ప్రాక్టికల్‌గా ఉపయోగించే నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ వర్క్‌షాప్‌ల ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు. మొదటి వర్క్‌షాప్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కిల్ డెవలెప్మెంట్ సంస్థ భాగస్వామ్య సంస్థ అయిన ఎల్.4జి సొల్యూషన్స్ కు చెందిన టెక్నికల్ ట్రైనర్ జయగోపినాథ్ అలవాలా రిసోర్స్ పర్సన్‌గా హాజరై విద్యార్థులకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఆయన జనరేటివ్ ఏఐ కు సంబంధించిన ప్రాథమిక అంశాలతో పాటు, ఆధునిక ఏఐ టూల్స్, ప్రాంప్ట్ ఇంజనీరింగ్ ఏ ఐ ఆధారిత కంటెంట్ జనరేషన్, కోడ్ జనరేషన్ తదితర అంశాలను ప్రాక్టికల్ ఉదాహరణలతో వివరించారు.అదేవిధంగా,గూగుల్ క్లౌడ్ కంప్యూటింగ్ ఫౌండేషన్ పై నిర్వహించిన రెండు రోజుల హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌కు ఆకాష్ పీకా, ట్రైనర్ మరియు డెవలపర్, రిసోర్స్ వర్సన్‌గా హాజరయ్యారు.ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్ ప్రాథమిక అంశాలు, గూగుల్ క్లౌడ్ ప్లాట్ ఫార్మ్ , క్లౌడ్ సర్వీసులు మరియు క్లౌడ్ ఆధారిత అప్లికేషన్ల వినియోగం వంటి అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు. విభాగాధిపతి డా.సి.హెచ్.. జానకి దేవి మాట్లాడుతూ, అకడమిక్ అభ్యాసంతో పాటు పరిశ్రమలో వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక తలపై విద్యార్థులకు ప్రాక్టికల్ వరిజ్ఞానాన్ని అందించడం ఈ.సి.ఇ విభాగం ప్రధాన లక్ష్యాలలో ఒకటి తెలిపారు. జనరేటివ్ ఏఐ మరియు క్లౌడ్ కంప్యూటింగ్‌పై విద్యార్థులు పొందిన నైపుణ్యాలు వారి అకాడమిక్ ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన, హ్యాకథాన్‌లు మరియు ప్లేస్‌మెంట్ అవకాశాల్లో ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ రెండు వర్క్‌షాప్‌ల ద్వారా కోర్ విద్యతో పాటు ఏఐ మరియు క్లౌడ్ కంప్యూటింగ్ మరియు డిజిటల్ టెక్నాలజీస్ పరిశ్రమకు అనుగుణమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించడంతో అకడమిక్ అభ్యాసానికి, పరిశ్రమ అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడానికి దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్లు డా. అరిగేల లక్ష్మణ సిరిధర, డా. ఎన్.వి. లలిత, డివ్యూటీ విభాగాధిపతులు డా.సి.హెచ్ . రవి శంకర్, డా. కె.హెచ్.కె. ప్రసాద్, విభాగం అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ

-స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులు సిద్ధంగా ఉండాలి

-జగ్గంపేట వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం

గండేపల్లి అక్టోబర్ 7 (కదిలించే వార్త):



జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో వివిధ కమిటీలలో నియమించబడిన సభ్యులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చింది.ఉప్పలపాడు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీమంత్రి జగ్గంపేట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోట నరసింహ హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డులను అందజేశారు ఈ సందర్భంగా తోట నరసింహ మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలకు గుర్తింపు, కల్పించడంలో ఐడీ కార్డులు ఒక ముఖ్యమైన ప్రతీక అని, వివిధ కమిటీలలో ఐడి కార్డులు కలిగిన ప్రతీ కార్యకర్తకు ప్రమాద బీమా గా 5,00,000 లక్షల రూపాయలను ఇన్సూరెన్స్ పాలసీ చేయడం జరిగిందని ఇది కార్యకర్తలవట్ల ఎంతో ప్రేమఅనురాగాలతో , వెన్నుదన్నుగా ఉండాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు ఇచ్చే భరోసాగా పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రతి కార్యకర్త ప్రజల్లో నిరంతరం అందుబాటులో ఉండాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సమన్వయంతో పనిచేయాలని, గ్రామ స్థాయిలో కార్యకర్తలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రధాన బలం అని, ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు నడిచి సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

వేలంక లో పల్లె పండుగ 3.0

-2 కోట్ల14 లక్షలతో రోడ్డుకు శంఖుస్థాపన

-పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కిర్లంపూడి, అక్టోబర్ 7 (కదిలించే వార్త) :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమం ఘనంగా జరిగింది.చిల్లంగి నుండి వేలంక మీదుగా పెద్దనాపల్లి వరకు 3.735 కి.మీ. రోడ్డు నిర్మాణానికి జగ్గంపేట శాసనసభ్యుడు , టీటీడీ బోర్డు సభ్యుడు , టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ శంఖుస్థాపన చేశారు.ఈ రోడ్డు అంచనా విలువ 2 కోట్ల 14 లక్షల రూపాయలు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాకే గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందని అన్నారు. గత గొడ్డలి పార్టీ పాలనలో రోడ్లు శిథిలావస్థకు చేరాయని అడుగడుగునా గుంతలు బురదమయంగా ఉండేవని ప్రజలు బయటకు రావాలంటే నరకం చూసేవారని అన్నారు. రైతులు విద్యార్థులు మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు.కూటమి ప్రభుత్వం పల్లె పండుగ ద్వారా ప్రతి గ్రామంలో రోడ్లు వేస్తోందని చిల్లంగి వేలంక పెద్దనాపల్లి రోడ్డు ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అని 214 లక్షలతో ఈ రోడ్డు పూర్తయితే 3 గ్రామాల ప్రజల కష్టాలు తీరుతాయని అన్నారు. ఇది కూటమి ప్రభుత్వం పల్లెలకు ఇస్తున్న భరోసా అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరం రెడ్డి కాశి బాబు, మారిశెట్టి భద్రం, గండే కాశి, చదరం చంటిబాబు, తూము కుమార్, గండే చినరాజు, గుడాల రాంబాబు, బోదిరెడ్ల సుబ్బారావు, గూడె బాల, ఇంటి చెల్లారావు, కూటమి నాయకులు అధికారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పౌల్ట్రీ రంగంలో సరికొత్త అధ్యాయం



-మల్లిసాల లో ఇషిక పౌల్ట్రీ ఫామ్ ఘన ప్రారంభం



జగ్గంపేట అక్టోబర్ 7 (కదిలించే వార్త) :

జగ్గంపేటలోని ఇండియన్ బాయిలర్స్ వారి పరివర్తన్ జన్ నెక్స్ట్ మల్లి శాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇషిక పౌల్ట్రీ ఫామ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా డాక్టర్ విజయబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, ముంద్రు ఎర్రబాబు హాజరై కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి పౌల్ట్రీ యజమాని కిరణ్ కు మరియు వారి మేనమామ రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పౌల్ట్రీ రంగం నేడు అత్యంత లాభదాయకమైన రంగంగా మారింది.యువ పారిశ్రామికవేత్త కిరణ్ అత్యాధునిక లేటెస్ట్ టెక్నాలజీతో ఈ ఇషిక పౌల్ట్రీ ఫామ్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది.ఇండియన్ బాయిలర్స్ వారి పరివర్తన్ జన్ నెక్స్ట్ మల్లీశాలలో ఈ ఫామ్ ఏర్పాటు చేయడం ద్వారా పౌల్ట్రీ రంగంలో నూతన అధ్యాయానికి తెరలేపారు. కోళ్ల రంగంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. వీరికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని తెలిపారు.ఈ ప్రారంభోత్సవం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగువడటంతో పాటు పౌల్ట్రీ రంగంలో ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వచ్చిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు,రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) స్థానిక మాజీ మండల అధ్యక్షులు అత్తులూరి నాగబాబు, పైడిపాల సత్యనారాయణ, స్థానిక నాయకులు హాజరయ్యారు.

శ్రీ చింతల వేంకట రమణ స్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారనికి హాజరైన మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి



తాడిపత్రి, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

అనంతపురం జిల్లా, తాడిపత్రి పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి నూతన కమిటీ ఎన్నిక ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఆలయ చైర్మన్ గా శరత్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా ధర్మకర్తలుగా శ్రీ జైని లక్ష్మినారాయణ,శ్రీ డి. రాధాకృష్ణ,శ్రీ జలదుర్గం దామోదర్ దాస్,శ్రీ కొండకుల సంజమ్మ,శ్రీమతి పి. వాణి,శ్రీ కె. నరసింహాచారి,శ్రీమతి దుద్దేల షర్మిల,శ్రీమతి బి. పెద్దక్క (9)మందితో కూడిన ఆలయ కమిటీ ఏర్పడింది. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలన్నారు.రేపటి నుండి చింతల వెంకటరమణ స్వామి ఆలయంలో దసరా శరణవరాత్రులు జరగనున్నాయనీ అందరూ వచ్చి పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమం కూటమి నాయకులు, పెద్ద ఎత్తున పట్టణ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నాం..

-ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్షన్ కమిషనర్ కు వివరించిన జిల్లా కలెక్టర్,

జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 08 :



అమరావతిలోని ఏపీ ఎలక్షన్ కమీషన్ కార్యాలయం నుంచి గురువారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ లు, ఎస్పీలు, ఆయా శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్షన్ కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ ఐఏఎస్ (రిటైర్డ్) సమీక్ష నిర్వహించారు.

అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని వివరించారు. ఎలెక్షన్ కమిషనర్ ఇచ్చిన ముఖ్యమైన సూచనలు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేవన్నారు. ముఖ్యంగా మెటీరియల్ ఏర్పాట్లు మరియు సంబంధిత రిజర్వేషన్లకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని రకాల చర్యలు చేవడుతున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పి సిఈఓ విజయలక్ష్మి, డిపిఓ నాగరాజునాయుడు, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంతరావు, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఓంకార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద అండ







-గండేపల్లి మండలంలో రూ.9.76 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు

-పంపిణీ చేసినజిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్

గండేపల్లి, అక్టోబర్ 8 (కదిలించే వార్త) :

గండేపల్లి మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం అత్యంత మానవీయంగా సాగింది. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ లబ్ధిదారుల ఇంటింటికి స్వయంగా వెళ్లి చెక్కులను అందజేసి వారి యోగక్షేమాలు, ఆరోగ్య వరిస్థితిని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఇద్దరికి రూ.1,90,517, మల్లేపల్లిలో ముగ్గురికి రూ.53,860, సురంపాలెంలో ఏడుగురికి రూ.4,40,792, పి. నాయకంపాలెంలో ఇద్దరికి రూ.1,76,363, తాళ్లూరు గ్రామంలో ఒకరికి రూ.98,117, మురారి గ్రామంలో ఒకరికి రూ.16,795 చొప్పున మొత్తం ఆరు గ్రామాలకు చెందిన 16 మంది లబ్ధిదారులకు కలిపి రూ.9,76,444 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదవాడి ఆరోగ్యానికి కొండంత భరోసాగా నిలుస్తోందని, ఒకవైపు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తూనే మరోవైపు అనారోగ్యం బారిన పడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుని ఆవన్నహస్తం అందిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా జగ్గంపేట నియోజకవర్గ శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయనిధి అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల కష్టాల్లో వారికి అండగా ఉండటమే తమ ధ్యేయమని, ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు చేర్చడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, గండేవల్లి మండల మాజీ వైస్



ఎంపీపీ కుంచె రాజా, క్లస్టర్ ఇంచార్జి జాస్తి వసంత్, అడబాల ఆంజనేయులు, అనుకూల శ్రీకాంత్, కుంచే రామకృష్ణ, పాలకుర్తి ఆదినారాయణ, యల్లమిల్లి సీఎం, ఉండవల్లి చందు తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజన్ 11 డేస్ కార్యక్రమం



-ప్రారంభించిన డిస్టిక్ గవర్నర్ చిట్టినీడి శ్రీనివాస్

-అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం

-లైన్స్ కంటి వైద్యశాల పేదలకు స్కూల్ విద్యా విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

జగ్గంపేట, అక్టోబర్ 8 (కదిలించే వార్త) :

లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 316 బి పిలుపు మేరకు వీక్స్ ఆఫ్ సర్వీస్ విజన్ కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు కంటే ఉదయ భాస్కర్ చౌదరి ఆధ్వర్యంలో గోకవరం రోడ్డులోని కొడూరి రంగారావు సుబ్బలక్ష్మి లయన్స్ జిల్లా కంటి ఆసుపత్రి, రాజేశ్వరి రామకృష్ణ లయన్స్ కంటి వైద్యశాల ఆవరణలో



గురువారం పలు సేవా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభించిన డిస్టిక్ లైన్స్ గవర్నర్ చిట్టినీడి శ్రీనివాస్. ముందుగా లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం అక్టోబర్ 8 నుండి 18 వరకు 11 రోజుల పాటు నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా జగ్గంపేట గోకవరం రోడ్డులోని ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో లైన్ కోడూరి శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాజేశ్వరి రామకృష్ణ లయన్స్ కంటి వైద్యశాలలో పేదలకు, స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అంధత్వ నివారణ, కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, కంటి పరీక్షలు, అవసరమైన వారికి ఉచితంగా కళ్ళద్దాలు పంపిణీ,



కేటరాక్ట్ ఆపరేషన్లకు ఎంపిక వంటి పలు సేవా కార్యక్రమాలను పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం ఇలా పలు సేవా కార్యక్రమాలు ఈ 11 రోజుల పాటు నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు మెట్టరాధా,ఉమామహేశ్వరరావు, గ్రంధి వెంకటేశ్వరరావు, జిల్లా లైన్స్ హాస్పిటల్ ట్రస్ట్ నెంబర్ డాక్టర్ బాలగంగాధర్ రావు, జిల్లా లైన్స్ డెవలప్మెంట్ కమిటీ నెంబర్ కొత్త కొండబాబు, వల్లూరి గంగాధర్ రావు, వి రామారావు, నక్క సత్యనారాయణ, కోడూరి శ్రీనివాస్ జగ్గంపేట లయన్స్ క్లబ్ సభ్యులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పలు లైన్స్ క్లబ్ ప్రతినిధులు, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయం



-జగ్గంపేటలో ఘనంగా ముగిసిన తొమ్మిదో జాతీయ పోషణ మాసం

-చిన్నారుల బంగారు భవిష్యత్తుకు పునాది అంగన్‌వాడీ కేంద్రాలే

-తహసీల్దార్ రమేష్

జగ్గంపేట,అక్టోబర్ 8 (కదిలించే వార్త) :

చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం, సమగ్ర వికాసమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని తహసీల్దార్ రమేష్ పిలుపునిచ్చారు.గురువారం జగ్గంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి పూర్ణిమ ఆధ్వర్యంలో తొమ్మిదో జాతీయ పోషణ మాసం – 2026 ప్రాజెక్టు స్థాయి ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రమేష్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుపైనే రాష్ట్ర, దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. పోషణ్ అభియాన్‌లో భాగంగా



ప్రభుత్వం చేవడుతున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సంపూర్ణ పోషణ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ తొమ్మిది నుండి అక్టోబర్ ఎనిమిది వరకు మూడు మండలాల్లోని నూట ఎనభై రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.తల్లిదండ్రుల్లో పిల్లల ఆరోగ్యం, పోషణ, పెంపకం వట్ల అవగాహన పెంచడంతో పాటు చిన్న నాటి నుంచే నైతిక విలువలను పెంపొందించి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అంగన్‌వాడీలు సమాజ భాగస్వామ్య కేంద్రాలుగా మారాలని పిలుపునిచ్చారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ మాట్లాడుత కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు సెప్టెంబర్ తొమ్మిది నుండి అక్టోబర్ ఎనిమిది వరకు తొమ్మిదో జాతీయ పోషణ మాసం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "మన అంగన్‌వాడీ – మన బాధ్యత" అనే భావనతో అంగన్‌వాడీ కేంద్రాలను కేవలం ప్రభుత్వ సేవలందించే కేంద్రాలుగా కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో వనిచేసే సామాజిక కేంద్రాలుగా



తీర్చిదిద్దాలన్నారు.గర్భిణులు, బాలింతలు, కౌమార బాలికల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా రక్తహీనత నివారణకు రాగులు, ఉలవలు, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, గుడ్లు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ కార్యకర్తలను ఆదేశించారు. ప్రైవేట్ ప్రీ-స్కూళ్లకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య, పోషకాహారం, ఆరోగ్య సేవలు అందేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.పోషణ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన చిరుధాన్యాలతో కూడిన పోషకాహార పదార్థాల ప్రదర్శన శాలలను అధికారులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డివ్యూటీ ఎండిఓ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీ ఎం కే నాగేశ్వరరావు, మండల విద్యాధికారి స్వామి, సహాయక ప్రాజెక్టు అధికారి, వైద్య ఆరోగ్య అధికారి, మహిళా పోలీస్, వర్యవేక్షకులు సునీత, అమ్మాజీ, కరీమున్నిశ, ఆశా, ఆరోగ్య సహాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో కూల్ రూఫ్ ఇళ్ల నిర్మాణానికి చర్యలు

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

అనంతపురం పట్టణంలో కూల్ రూఫ్ ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మున్సిపాలిటీలో కూల్ రూఫ్ ఇళ్ల నిర్మాణానికి స్వస్తి టీం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... అనంతపురం జిల్లాలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయన్నారు. జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న వేడిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు చల్లదనాన్ని కల్పించేందుకు ఇంటి పైకప్పుపై ధర్మోఫిట్ అనే పెయింట్ వేసి వేడిని తగ్గించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. దీంతో ప్రజలకు ఎటువంటి ఆనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కూల్ రూఫ్ యాక్షన్ ప్లాన్ కు సంబంధించి మున్సిపాలిటీలో మొదట 5, కాలనీలను పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇందులో హమాలీ కాలనీ, రాణి నగర్ హరిజనవాడ, మారుతీ నగర్ రైల్వే సైడ్, ఆజాద్ నగర్ నదిమివంక, ఈ 5,కాలనీలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇంటి పైకప్పుపై ధర్మోఫిట్ పెయింట్ వేసి వేడిని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో ముఖ్యంగా మున్సిపల్ కార్పొరేషన్



మరియు మెప్మా సంయుక్తంగా జిల్లాలో కూల్ హోమ్స్ నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, మెప్మా పీడీ విశ్వజ్యోతి, ఐసిడిఎస్ పీడీ షాజిదా బేగం, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ, తదితరులు పాల్గొన్నారు.

పీఎం సూర్య ఘర్ పథకం పనులను వేగవంతం చేయాలి

- ప్రజలు ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ఈ శేషాద్రి శేఖర్..

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందేలా వనులను వేగవంతం చేయాలని అనంతపురం ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు అక్టోబర్ 7 నుంచి 9వ తేదీ వరకు పీఎం సూర్య ఘర్ సేవా సేతు అభియాన్ శిబిరాలను నిర్వహించారు. ప్రతి సబ్ డివిజన్‌లో ప్రత్యేక£ PMSG స్టాల్/కియోస్క్ ఏర్పాటు చేసి, ఆన్‌లైన్



రిజిస్ట్రేషన్, కౌన్సెలింగ్/గ్రీవెన్స్, ఎంపానెల్డ్ వెండర్లు, బ్యాంకర్ల కోసం ప్రత్యేక డెస్క్‌లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా



APSPDCL అధికారులు, బ్యాంకర్లు, ఎంపానెల్డ్ వ

జగ్గంపేటలో కిసాన్ మేళా - 2026








-రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట,అక్టోబర్ 7 (కదిలించే వార్త) :

జగ్గంపేట కాపు కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వ్యవసాయ శాఖ, కాకినాడ జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో కిసాన్ మేళా 2026 కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఆహ్వానితులందరికీ ఘన స్వాగతం పలికి, రైతులకు వలు అంశాలపై సూచనలు సలహాలు అందజేసిన వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గరిమెళ్ళ శ్రీనివాస్ అనంతరం వ్యవసాయం, అనుబంధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను పరిశీలించారు.ఆధునిక పరికరాలు, నూతన వంగడాలు, ప్రకృతి ఎరువుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా అనేక పంటలు పండించాలని, ప్రతి రైతు పంటల బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం ఉన్నందున ఆరుతడి పంటలు వేసుకోవాలని, రసాయన ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేయాలని, మూడు పంటలకు ఒకసారి విత్తన మార్పిడి చేయాలని కోరారు.అన్నదాత సుఖీభవ ద్వారా జగ్గంపేట నియోజకవర్గంలోనే 71 కోట్ల 94 లక్షలు రైతులకు అందించామని, సహకార రుణాలకు వన్ టైం సెటిల్మెంట్ త్వరలో తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల నూరిబాబు, రాష్ట్ర డైరెక్టర్లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, ఎస్వీఎన్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, దేవరపల్లి మూర్తి, సొసైటీ చైర్మన్ లు, బుర్రి సత్తిబాబు, ఉప్పలపాటి బుల్లెబ్బు, కంటిపూడి సత్యనారాయణ, కందుల కొండయ్య చౌదరి, దిడ్డి శ్రీను, టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, ఆత్మ జిల్లా పిడి రాబర్ట్ పాల్, ప్రకృతి వ్యవసాయ జిల్లా మేనేజర్ ఎలియాజర్, ఏడిహెచ్ రామస్వామి, డిహెచ్ఓ సిరిల్, ఏపిడి ఏపిఎంఐపి ప్రసాద్, ఏడిఏ బిసిఎల్ రత్నా ప్రశాంతి, పెద్దాపురం, మార్టేరు శాస్త్రవేత్తలు రామభద్ర రాజు , నరసింహారావు, పెద్దాపురం ఉద్యాన శాస్త్రవేత్త సునీత, పెద్దాపురం ఏడిఏ దయకుమార్, రాజమండ్రి వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సునీత, శంఖవరం, జగ్గంపేట, తుని, గండేపల్లి, ఏలేశ్వరం, కిర్లంపూడి వ్యవసాయాధికారులు, ఏలేశ్వరం, జగ్గంపేట ఉద్యానవన శాఖ అధికారులు, విఏఏలు, విహెచ్ఏలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ టూవీలర్ స్టాండ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

-అధిక వసూళ్లపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు..పూల నాగరాజు




అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

ఆర్టీసీ బస్టాండ్లలోని టూ వీలర్ స్టాండ్లలో వాహనదారుల నుంచి టోకెన్ పేరుతో అధికంగా వసూలు చేస్తున్నారంటూ వచ్చిన ఫిర్యాదులపై ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు స్పందించారు. అధికారులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్లోని టూ వీలర్ స్టాండ్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనదారుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులపై స్టాండ్ నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన స్టాండ్లపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని పూల నాగరాజు తెలిపారు. వాహనదారుల నుంచి నిర్ణీత రుసుము మాత్రమే వసూలు చేయాలని, అధిక మొత్తంలో వసూలు చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు

అనధికార లేఅవుట్లు, నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

-లేఅవుట్లు, నిర్మాణాలకు 'పుడా' ఆమోదం తప్పనిసరి

-జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్,08:



శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసే అనధికార లేఅవుట్లు, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే భవన నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని వుట్టపర్తి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (PUDA) వైస్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ మరియు అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ మంత్రి మౌర్య భరద్వాజ్ ఆదేశించారు.గురువారం రోజున కదిరి డివిజన్ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఎంపీడీవోలు, డీఎల్‌పీవో మరియు జిల్లా వంచాయతీ అధికారి (DPO)లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో అనధికారికంగా రూపుదిద్దుకుంటున్న లేఅవుట్లు, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాలను తక్షణమే గుర్తించి, చట్టప్రకారం నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముందస్తు అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసి ప్రజలను మభ్యపెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.భవిష్యత్తులో క్షేత్రస్థాయిలో ఎక్కడైనా అనధికార లేఅవుట్లు లేదా నిబంధనల ఉల్లంఘనలతో కూడిన నిర్మాణాలు వెలిస్తే చూసీచూడనట్లు వ్యవహరించే అధికారులపై, సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అనుమతులు పొందిన తర్వాతే ప్లాట్ల విక్రయాలు, భవన నిర్మాణాలు చేపటేలా స్థానిక అధికారులు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.వెంచర్ వేసిన స్థలానికి లేదా లేఅవుట్‌కు గ్రాఖణూ ఆమోదించిన లేఅవుట్ వర్మిషన్ (LP) నంబర్ మరియు అనుమతి పత్రాలను డెవలపర్/విక్రేత నుండి సరిచూసుకోండి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (DTCP) లేదా PUDA అధికారిక వెబ్‌సైట్/పోర్టల్‌లోకి వెళ్లి అనుమతి పొందిన (Approved) లేఅవుట్ల జాబితాలో ఆ వెంచర్ ఉందో లేదో సరిచూసుకోవచ్చు. స్థానిక వంచాయతీ కార్యదర్శి, వీఆణూ లేదా గ్రాఖణూ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించి సదరు ప్లాట్/భవనానికి చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయో లేదో నిర్ధారించుకున్న తర్వాతే కొనుగోలు ఒప్పందాలు చేసుకోండి. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పుడా సహాయ ప్రణాళికాధికారి (APO), టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ (TPA) మరియు ఇతర పుడా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడమే టీడీపీ లక్ష్య

-బీసీల 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించి రాజకీయ ద్రోహం చేసినది జగన్ రెడ్డే

-ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం..

పూల నాగరాజు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు అన్నారు. టీడీపీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ బీసీలకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యం కల్పించేందుకు తీసుకున్న నిర్ణయాలు, విధానాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని తెలిపారు. అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం 34 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపట్టిందని పూల నాగరాజు పేర్కొన్నారు. బీసీల రాజకీయ సాధికారత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు దశాబ్దాలుగా ఉన్న 34 శాతం రాజకీయ రిజర్వేషన్లను 24 శాతానికి కుదించడం ద్వారా జగన్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని, ఇది బీసీల రాజకీయ ప్రాతినిధ్యంపై చేసిన రాజకీయ ద్రోహమని పూల నాగరాజు గారు విమర్శించారు. 34 శాతం రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గడం వల్ల స్థానిక సంస్థల్లో బీసీలకు దక్కాల్సిన అనేక రాజకీయ అవకాశాలు తగ్గిపోయాయని ఆయన అన్నారు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని తగ్గించిన గత ప్రభుత్వ విధానాలను బీసీ సమాజం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపట్టిందని పూల నాగరాజు తెలిపారు. బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలన్నదే టీడీపీ విధానమని స్పష్టం చేశారు. బీసీల రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత కోణంలో చూడాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు దక్కాల్సిన రాజకీయ అవకాశాలను కాపాడేందుకు ప్రభుత్వం న్యాయపరంగా ముందుకు సాగుతోందని తెలిపారు. అన్న ఎన్టీఆర్ బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యం కల్పించిన స్ఫూర్తిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని పూల నాగరాజు అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా రాజకీయ భాగస్వాములుగా చూడాలన్నదే తెలుగుదేశం పార్టీ విధానమని స్పష్టం చేశారు. బీసీలకు 34 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు బీసీ సమాజం అండగా నిలవాలని పూల నాగరాజు కోరారు. బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత కోసం టీడీపీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. బీసీలకు దక్కాల్సిన హక్కులు, రాజకీయ అవకాశాలను అడ్డుకునే విధానాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, జగన్ రెడ్డి తన వైఖరిని మార్చుకుని బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే ప్రయత్నాలకు సహకరించాలని పూల నాగరాంజు కోరారు. బీసీలకు 34 శాతం రాజకీయ ప్రాతినిధ్యం -- సామాజిక న్యాయం -- బీసీల సాధికారత కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం పోరాడుతుందని అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దిన్ పాల్గొన్నారు.



టీడీపీ జిల్లా కార్యాలయ స్థలాన్ని పరిశీలించిన జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, వాస్తు పరిశీలకుడు జయరాం రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన కార్యాలయ నిర్మాణానికి సంబంధించి వాస్తు, వాహనాల పార్కింగ్, భవన సముదాయం నిర్మాణ విధానం, పార్టీ కార్యకలాపాలకు అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలను టిడిపి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అనుకూలంగా, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా కార్యాలయ నిర్మాణ ప్రణాళికను రూపొందించడంపై సంబంధితులతో చర్చించారు. అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలకు కేంద్రంగా నిలిచేలా నూతన కార్యాలయాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు పూల నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి,టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, మాజీ సర్పంచ్, క్లస్టర్ ఇంచార్జ్ డిష్ నాగరాజు, మాజీ జానపద అకాడమీ చైర్మెన్ పొట్లూరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




శ్రీ సత్యసాయి జిల్లాలో పారదర్శకంగా మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియ పూర్తి

-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్,08:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన మద్యం విధానం 2026-27 లీజు సంవత్సరానికి సంబంధించి శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో మద్య దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియ గురువారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కన్ఫారెన్స్ హాలు నందు విజయవంతంగా పూర్తయింది. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను పూర్తి స్థాయిలో పారదర్శకంగా, లాటరీ వద్ధతి ద్వారా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం శ్రీ సత్యసాయి జిల్లాలో మొత్తం 17 మద్యం దుకాణాలకు సంబంధించి ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫై చేసిన మొత్తం దుకాణాలు: 17 దరఖాస్తులు స్వీకరించిన దుకాణాలు: 10 మొత్తం వచ్చిన దరఖాస్తుల సంఖ్య: 47 దరఖాస్తులు రాని దుకాణాలు: 7 ఈ రోజు ఉదయం జిల్లా కలెక్టర్ సమక్షంలో, దరఖాస్తుదారులు సమక్షంలో లాటరీ తీసి 10 దుకాణాలకు లైసెన్సీలను కేటాయించారు. దరఖాస్తులు రాని మిగిలిన 7 దుకాణాలకు సంబంధించి ప్రభుత్వ తదువరి ఆదేశాల మేరకు త్వరలోనే తగిన నిర్ణయం తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.

-దివిజన్ల వారీగా కేటాయించిన దుకాణాలు...

ధర్మవరం వరిధిలో :5 1 +. జగదీశ్ నకు, తాడిమర్రి మండలం: 1 డి. రామ మోహన్ నకు, ముదిగుబ్బ మండలం :2 +. శివ సాయి నాయుడు నకు, ఆ. ఆనంద్ నకు బత్తలపల్లి :1 ఖ. చంద్రబాబు నాయుడు నకు హిందూపురం పరిధిలో: 1 పరిగి:01 వీ.ఎ. చరణ్ నకు పుట్టవర్తి వరిధిలో:2 కొత్తచెరువు: 1 జ. సోమ్ శేఖర్ నకు నల్లమాడ : 1 +. లోకేష్ నకు మడకశిర వరిధిలో: 2 ండకశిర నగర పంచాయతీ: 1గ్రా.ఎ. వైష్ణవి నకు రోల్ల మండలం: 1 జ. లోకేష్ నకు లాటరీ వద్ధతిలో షాపులు కేటాయించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎంపికైన లైసెన్సీలు అందరూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి, కేటాయించిన వేళల్లో మాత్రమే షాపులను నిర్వహించాలి.ఎలాంటి అక్రమ విక్రయాలు, బెల్ట్ షాపుల నిర్వహణ లేదా ధరల ఉల్లంఘనకు పాల్పడితే లైసెన్సులను రద్దు చేయడంతో పాటు చట్టపరమైన తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా సౌకర్యాన్ని మరియు శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని ఎక్సైజ్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

భూ సమస్యల పరిష్కారం, రీసర్వే పనుల్లో వేగం పెంచాలి




-రెవెన్యూ దరఖాస్తుల్లో 'జీరో పెండెన్సీ' సాధించాలి

-రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

-22ఎ, చుక్కల భూముల సమస్యలపై అధికారులకు కీలక ఆదేశాలు

-మ్యుటేషన్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వహిస్తే చర్యలు తప్పవు

-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ఆదేశాలు

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,అక్టోబర్,08:

కలెక్టరేట్‌లో లోని పిజిఆర్ఎస్ హాల్ లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన గురువారం రెవెన్యూ అధికారుల విస్తృత సమీక్షా సమావేశం నిర్వహించబడింది. రెవెన్యూ శాఖకు సంబంధించిన 10 ప్రధాన అజెండా అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేస్తూ సమీక్ష నిర్వహించారు. సమీక్షలోని కలెక్టర్ ఆదేశాలు: పోర్టింగ్, DLR (డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్) మరియు గుడ్ ఫర్ ప్రింటింగ్ ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి. పైప్‌లైన్ పనులు, ఫేజ్-4 జాయింట్ స్రావీలు మరియు ఫేజ్-5 గ్రౌండ్ ట్రూతింగ్ (GT) పనులను వేగవంతం చేయాలి. మిగిలిన ఖాతాలకు సంబంధించి రెండవ విడత పాస్ పుస్తకాల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేయాలి. నెట్‌వర్క్ సిగ్నల్ లేని ప్రాంతాలు, సాంకేతిక లోపాలున్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. F-Lina (సరిహద్దు కొలతలు), =ా= (హక్కుల రిజిస్టర్), రీసర్వే సేవలపై ప్రజల నుండి IVRS ద్వారా స్వీకరిస్తున్న అభిప్రాయాల ఆధారంగా మరింత పారదర్శకంగా సేవలు అందించాలి. సేవా కాలపరిమితి (SLA) దాటి పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి 'జీరో పెండెన్సీ' సాధించాలి. అనవసర జాప్యం వహిస్తే బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తప్పవు. Section 22ఎ నిషేధిత జాబితా మరియు చుక్కల భూములకు సంబంధించిన సమస్యలను చట్టబద్ధ నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కరించి, అర్హులైన రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించాలి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన అర్జీలను నాణ్యతతో, సకాలంలో పరిష్కరించాలి. ఆర్‌డిఓలు, తహశీల్దార్లు తమ మండలాల పరిధిలోని అర్జీల పురోగతిపై పర్యవేక్షణ పెంచాలి. మండలాల వారీగా ఉన్న సాంకేతిక భూ సమస్యలు, పెద్ద ఎత్తున పెండింగ్‌లో ఉన్న అంశాలను వర్గీకరించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి. కోర్టు కేసులు, చట్టపరమైన వ్యవహారాల సమాచారాన్ని గ్రా=జమీ మరియు గ్రాజమీ ఆన్‌లైన్ పోర్టల్స్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి. జాతీయ రహదారుల నిర్మాణానికి కావలసిన భూసేకరణ ప్రక్రియ, చీఎ అవార్డుల మంజూరు మరియు APIIC పారిశ్రామిక ప్రాజెక్టుల భూకేటాయింపుల ప్రక్రియను వేగవంతం చేసి, బాధితులకు నష్టపరిహారం సకాలంలో చెల్లించాలి. ప్రభుత్వ భూముల పరిరక్షణ, సరిహద్దు రాళ్ల సంరక్షణ మరియు ఆక్రమణల నిరోధానికి కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజలకు జవాబుదారీతనంతో వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో సమస్యలను స్వయంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్‌డిఓలు, సర్వే శాఖ అధికారులు, జిల్లా పరిధిలోని తహశీల్దార్లు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పి సి పి ఎన్ డి టి పై షార్ట్ ఫిలిం విజేతలు వీరే

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 08 :



అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, లింగ వివక్షత నిర్మూలన పై వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన షార్ట్ ఫిలిం పోటీల్లో విజేతలను ప్రకటించారు. ప్రథమ ఉత్తమ షార్ట్ ఫిలిం గా "నాన్న నిర్ణయం"(కె ఎస్ ఎన్ డిగ్రీ కాలేజ్, అనంతపురం) ద్వితీయ బహుమతికి "నా తప్పేమిటి నాన్న",(గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ అనంతపురం) తృతీయ బహుమతి కి "ఆమె కోసం ఒక ప్రతిజ్ఞ(గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ అనంతపురం) లు ఎంపిక అయ్యాయి. ఎంపికైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మొదటి బహుమతిగా 30000, రెండవ బహుమతిగా 20000, మూడవ బహుమతిగా 10000 రూపాయలు చెక్ రూపంలో అందించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు

జిల్లా పరిపాలనలో నవ శకం ఎస్సీ, ఎస్టీ సమస్యలకు ప్రత్యేక వేదిక

-ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసినందుకు అధికారులకు దళిత సంఘాల ప్రతినిధుల కృతజ్ఞతలు

-ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ కలెక్టర్, అధికారులకు దళిత నేతల హర్షం

-ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక 'ప్రజావాణి' -- 159 అర్జీల స్వీకరణ



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 08:

శ్రీ సత్యసాయి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను ప్రత్యేకంగా స్వీకరించి పరిష్కరించేందుకు జిల్లాలో తొలిసారిగా ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంపై దళిత సంఘాల ప్రతినిధులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను ప్రత్యేకంగా స్వీకరించి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసినందుకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్యతో పాటు సంబంధిత అధికారులకు దళిత సంఘాల ప్రతినిధులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన సమస్యలను ప్రత్యేకంగా స్వీకరించి, వాటిని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కరించేందుకు ఈ వేదిక దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. తమ సమస్యలను అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కార చర్యలు చేపడతారన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, కమిటీ సభ్యులు, డీపీఎంసీ (ఐఎంఏజ), హెచ్ఆర్సీ (ఎ=జ) సభ్యులు తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల నుంచి మొత్తం 159 అర్జీలు వచ్చాయి. వీటిపై తక్షణమే తగిన చర్యలు తీసుకుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు ఎండార్స్‌మెంట్ జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా వేదికను ఏర్పాటు చేసి, తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పించినందుకు జిల్లా యంత్రాంగానికి వారు మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఎమ్. మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ కొండయ్య,ఎస్‌డిసి విజయ కుమారి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్,ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి,కదిరి ఆర్డీఓ కలావతి,మడకశిర ఆర్డీఓ ప్రసన్నలక్ష్మి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గుంతకల్లు సబ్ డివిజన్‌లో 5 ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

త్వరలో జరుగునున్న ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లో 41 రికార్డులు లేని ద్విచక్ర వాహనాలు స్వాధీనం గుంతకల్లు డీఎస్పీ ఆధ్వర్యంలో సమస్యాత్మక ప్రాంతాలు, గ్రామాలలో విస్తృత తనిఖీలు...పాత నేరస్తులు, అనుమానితుల ఇళ్లలో చెకింగ్స్ త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, అనుమానాస్పద కార్యకలాపాల కట్టడికి పోలీసులు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా గుంతకల్లు సబ్ డివిజన్ పరిధిలో డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గుంతకల్లు సబ్ డివిజన్ పరిధిలోని 5 పోలీసు స్టేషన్ల పరిధిలోని 350 ఇళ్లలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి 350 ఇళ్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సరైన రికార్డులు లేని 41 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా వాహనాల తనిఖీలు నిర్వహించి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. కార్డన్ సెర్చ్‌ల సందర్భంగా పాత ఎన్‌డీపీఎస్ కేసుల నిందితులు, అనుమానాస్పద వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా ప్రజల భద్రతకు విఘాతం కలిగించే కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగుతుంది.

విదేశీయుల వసతి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం తప్పనిసరి

-జిల్లా ఎస్పీ పి. జగదీష్, IPS

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 08 :




వివిధ పనుల నిమిత్తం అనంతపురం జిల్లాకు వచ్చే విదేశీ పౌరుల వసతి వివరాలను సంబంధిత వసతి నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్, IPS స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లాలోని హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ఇతర ప్రైవేట్ వసతి గృహాల నిర్వాహకులకు జిల్లా ఎస్పీ సూచనలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఇమ్మిగ్రేషన్ నిబంధనల ప్రకారం విదేశీ పౌరుల వసతి వివరాలను FORM C/FORM III ద్వారా నమోదు చేయడం సంబంధిత నిర్వాహకుల చట్టపరమైన బాధ్యత అని తెలిపారు. జిల్లా భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా జిల్లాలో బస చేసే ప్రతి విదేశీ పౌరుడి వివరాలు పోలీసు మరియు సంబంధిత ఇమ్మిగ్రేషన్ అధికారులకు అందుబాటులో ఉండేలా చూడాలని ఎస్పీ సూచించారు.

-ముఖ్యమైన నిబంధనలు, మార్గదర్శకాలు :

1. ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు : విదేశీ పౌరులకు వసతి కల్పించే హోటళ్లు, లాడ్జీలు, రిసార్టులు, గెస్ట్ హౌస్‌లు, విద్యాసంస్థలు మరియు ఇతర వసతి నిర్వాహకులు సంబంధిత అధికారిక ఖీశీతీవఅస్త్రఅవతీం/xఎఎఅస్త్రతీఖీఅశీఅ శీఅశ్రీఅఅవ జూశీతీఖీశ్రీలో నమోదు చేసుకుని అవసరమైన యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ పొందాలి. 2. పాస్‌పోర్ట్, వీసా తనిఖీ : విదేశీ పౌరులకు గది లేదా వసతి కేటాయించే ముందు వారి చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ మరియు వీసా వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలి. 3. FORM C/FORM III నమోదు : విదేశీ పౌరుడు వసతి ప్రాంగణానికి చేరుకున్న వివరాలను నిర్దేశిత గడువులోగా సంబంధిత FORM C/FORM III ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి, అవసరమైన వ్యక్తిగత వివరాలు మరియు ఫోటోను అప్‌లోడ్ చేయాలి. 4. నిష్క్రమణ వివరాలు : విదేశీ పౌరుడు వసతి ప్రాంగణాన్ని విడిచి వెళ్లినప్పుడు, వారి చెక్-అవుట్/నిష్క్రమణ వివరాలను కూడా సంబంధిత పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు : విదేశీ పౌరుల రాక, బస మరియు నిష్క్రమణ వివరాలను నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించినా, తప్పుడు సమాచారం అందించినా లేదా చట్టవిరుద్ధంగా వసతి కల్పించినా, సంబంధిత ఖీశీతీవఅస్త్రఅవతీంశ్రీఖీ, 1946 మరియు అమల్లో ఉన్న ఇమ్మిగ్రేషన్ చట్టాలు, నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. క్రిమినల్ చర్యలు : తప్పుడు సమాచారం అందించడం, చెల్లుబాటు కాని లేదా గడువు ముగిసిన వీసాతో ఉన్న విదేశీ పౌరులకు ఉద్దేశపూర్వకంగా వసతి కల్పించడం లేదా ఇతర ఇమ్మిగ్రేషన్ నిబంధనలను ఉల్లంఘించడం గుర్తించినట్లయితే, సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోబడతాయి. నిరంతర తనిఖీలు : దేశీ పౌరుల వసతి వివరాల నమోదులో నిర్లక్ష్యం వహించే హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లు మరియు ఇతర వసతి ప్రాంగణాలపై పోలీసులు నిరంతర తనిఖీలు నిర్వహిస్తారు. నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన నిర్వాహకులపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటారు. జిల్లాలో విదేశీ పౌరులకు వసతి కల్పిస్తున్న ప్రతి నిర్వాహకుడు ఇమ్మిగ్రేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించి, విదేశీ పౌరుల వివరాలను నిర్దేశిత విధానంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్, IPS సూచించారు.

జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS ని మర్యాద పూర్వకంగా కలిసిన అనంతపురం రూరల్ నూతన సబ్ డివిజనల్ అధికారి

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 08 :



జిల్లా ఎస్పీ పి. జగదీష్ IPS ని నూతన అనంతపురం రూరల్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ASP అశ్విన్ మణిదీప్ IPS మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కి అశ్విన్ మణిదీప్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, మరియు ప్రజల సమస్యలపై త్వరితగతిన స్పందించడం వంటి అంశాలపై ఎస్పీ ఆయనకు పలు సూచనలు చేశారు. నూతన రూరల్ ఎస్డిపిఓ శ్రీ అశ్విన్ మణిదీప్ ఖూ గతంలో జిల్లాలోనే ట్రైనీ ఐపీఎస్ అధికారిగా ప్రొబేషనరీ విధులు నిర్వర్తించి, స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగి ఉన్నారు. జిల్లాలో మునుపటి అనుభవం ఉండటంతో రూరల్ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం







అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా జోష్ (జీశీంష్ట్ర) (joint sqad for health) టీమ్ లాంచ్ ప్రోగ్రాం ఢిల్లీలో ఉన్నటువంటి భారత్ మండపంలో 8-10-2026 న 11-00ఘఎ నుండి 12-00ఙూఎ గంటల వరకు జరగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో ఆ ప్రోగ్రామ్ ని నేషనల్ వైడ్ వర్చువల్ గా అందరూ కూడా వీక్షించడం జరిగినది. అందులో భాగంగానే మన అనంతపురం నుంచి డీఎంహెచ్ఓ గారి ఆధ్వర్యంలో అందరూ కూడా వీక్షించడం జరిగినది. ఈ సందర్భంగా డి యం ఎచ్ ఓ మాట్లాడుతూ ఈ జూఆం టీం యొక్క ముఖ్య ఉద్దేశం ,ఈ జూఆం టీంలో పదకొండు మంది సభ్యులతో ఫామ్ అయి ఉంటుంది. అందులో ఒకరు క్లాస్ వన్ నోడల్ ఆఫీసర్ గా ఎంపీడీవో గారు ఉంటారు. అలాగే 5 మంది చీజజ స్టూడెంట్స్, 5 మంది వీఎ దీష్ణుతీఖ్ జశీశ్రీబఅవతీం ఇందులో సభ్యులుగా ఉంటారని,ఈ టీం యొక్క ముఖ్య ఉద్దేశం TB గురించి అవేర్నెస్ కల్పించడం. అలాగే టిబి పేషెంట్స్ కి అవసరమైనటువంటి సహాయం అందించడం. అందులో భాగంగానే నిక్షయ మిత్రగా ఉంటూ వాళ్లకి psycho social support అందించడం. అలాగే వాళ్ళ పరిసరాలను ఎలా పెట్టుకోవాలి? వాళ్ళు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? టిబి ట్రీట్మెంట్ తీసుకుంటున్నప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఇలాంటి అవేర్నెస్ కి సంబంధించిన విషయాలన్నీ కూడా వాళ్లకి చెప్పడము ఈ టీం యొక్క ముఖ్య ఉద్దేశము.అని తెలిపారు కార్యక్రమం చివరిలో వచ్చిన అందరితో టీబీ ప్రతిజ్ఞ చేపించడం జరిగినది. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ నివారణ అధికారి డాక్టర్ జయలక్ష్మి,వైద్య కళాశాల నుండి డాక్టర్ అశోక్ కుమార్ యన్ సి సి క్యాడెట్స్,మై భారత్ వాలంటరీస్,టీబీ చాంపియన్స్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తల్లి, శిశు మరణాల నివారణపై సమీక్ష





అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

తల్లి, శిశు మరణాలను నివారించేందుకు ప్రసూతి వైద్య సేవల్లో మరింత నాణ్యత, సమన్వయం పెంచే దిశగా ప్రామాణిక వైద్య ప్రోటోకాల్స్ రూపొందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కట్టా వెంకటేశ్వర్లు సూచించారు. ంతన ఛాంబర్ లో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోముల్లో పనిచేస్తున్న ప్రసూతి మరియు, మత్తు వైద్య నిపుణులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ఆసుపత్రులకు చెందిన 19 మంది వైద్య నిపుణులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ ప్రసూతి సమయంలో ఎదురయ్యే అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని, హై రిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించడం, సకాలంలో ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించడం తో పాటు, తల్లి మరియు శిశు ప్రాణాలను కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. సుఖ ప్రసవం , సిజేరియన్ లకు ముందు 15 రోజుల్లోపు నిర్వహించిన తాజా వైద్య పరీక్షల నివేదికలను వరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. సాధారణ, అత్యవసర శస్త్ర చికిత్సలకు అవసరమైన పరీక్షలు, నిర్వహణ విధానాలు వేర్వేరుగా ఉండేలా ప్రామాణిక ప్రోటోకాల్స్ రూపొందించాలని నిర్ణయించారు. అత్యవసర శస్త్రచికిత్సల సందర్భంలో కూడా అందుబాటులో ఉన్న తాజా వరీక్షా నివేదికలను పరిశీలించిన తరువాతే సాధ్యమైన మేరకు చికిత్సా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదకర గర్భిణీ స్త్రీలకు 2డి ఎకో పరీక్షను తప్పనిసరిగా చేయాలని నిర్ణయించారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీని ఉన్నత వైద్య కేంద్రానికి రిఫర్ చేసే సమయంలో శిక్షణ పొందిన అనస్తీషియా టెక్నీషియన్, ఏఎన్ఎం, రోగి పరిస్థితి, చికిత్సలో ఉన్న ప్రమాదాలు, అందుకు తీసుకోవాల్సిన చికిత్సా విధానం గురించి రోగి మరియు వారి సహాయకులకు స్పష్టంగా వివరించాలని ఈ ప్రక్రియను వీడియో రికార్డు చేసే విధానాన్ని కూడా అమలు చేయాలని సమావేశం నిర్ణయించింది. ప్రసూతి మరియు గైనకాలజీ విభాగాల్లో 4--5 పడకల ప్రత్యేక గర్భస్థ సంబంధ ఐ సి యు ఏర్పాటు చేయడం ద్వారా అధిక ప్రమాద గర్భిణీలకు నిరంతర పర్యవేక్షణ, అత్యవసర వైద్య సేవలు మరియు అవసరమైన ప్రత్యేక చికిత్స అందించేందుకు వీలు కలుగుతుందని సమావేశంలో అభిప్రాయ వడ్డారు. అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో సమన్వయం చేసుకుని ప్రసూతి నియమ నిబంధనలు రూపొందించి, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసువత్రుల్లో వాటిని కచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. తల్లి, శిశు మరణాలను మరింతగా తగ్గించేందుకు ప్రతి కేసును సమగ్రంగా అంచనా వేసి, ప్రమాద సంకేతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన సమయంలో సరైన వైద్య కేంద్రానికి తరలించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశాలను పెంచవచ్చని సమావేశం అభిప్రాయబడింది . సమావేశంలో డి సి హెచ్ ఎస్ డా. ఈ. వెంకటరావు , ప్రసూతి విభాగాధిపతి డా. షంషాద్ బేగం , అనస్తీసియా విభాగవు అధిపతి డా. నవీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నివేదిత, ఫోగ్ సంస్థ నుండి డాక్టర్ అరుణ డిపిహెచ్ఎన్ఓ ప్రమీల దేవి తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి ఏర్పాటు చేయాలి

-CAPCO చైర్మన్ జ. సురేష్ కుమార్

-ధరల నియంత్రణ కమిటీలలో వినియోగదారులకు ప్రాతినిధ్యం

విజయవాడ, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలిని సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (CAPCO) చైర్మన్ జి. సురేష్ కుమార్ కోరారు. ఈ మేరకు రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు మరియు సివిల్ సప్లైస్ కమిషనర్ శ్రీ కే. కన్నబాబు, ఖూ ని విజయవాడలోని కమిషనర్ కార్యాలయంలో కలిసి జ్ఞాపికను ఆధ్వర్యంలో మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో CAPCO గౌరవ అధ్యక్షులు శ్రీ ఎం. నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ శ్రీ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు, మచిలీపట్నం జిల్లా అధ్యక్షులు శ్రీ సైకం భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా CAPCO చైర్మన్ జి. సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వినియోగదారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణ, ఆహార కల్తీ, ధరల నియంత్రణ, లీగల్ మెట్రాలజీ, ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS), వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు.

రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు, మార్కెట్ పరిస్థితులు, అధిక ధరలు మరియు వినియోగదారులపై పడుతున్న ఆర్థిక భారాన్ని సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి ధరల నియంత్రణ/పర్యవేక్షణ కమిటీతో పాటు జిల్లా స్థాయి ధరల నియంత్రణ/పర్యవేక్షణ కమిటీలలో వినియోగదారుల సంఘాల ప్రతినిధులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని జ్ఞాపిక తరపున కోరినట్లు జి. సురేష్ కుమార్ తెలిపారు. వినియోగదారుల సంఘాలు క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను నిరంతరం గుర్తిస్తూ ఉంటాయని, అందువల్ల ధరల పర్యవేక్షణ కమిటీలలో వారి ప్రతినిధులు సభ్యులుగా ఉంటే ధరలపై వాస్తవ పరిస్థితులను ప్రభుత్వానికి తెలియజేయడంతో పాటు, అధిక ధరలు, కృత్రిమ కొరత, అక్రమ నిల్వలు మరియు వినియోగదారుల దోపిడీని అరికట్టడంలో మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో వినియోగదారుల సమస్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రభుత్వానికి తగిన సూచనలు మరియు సిఫారసులు అందించేందుకు రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి కీలక వేదికగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలలో పనిచేసే సంబంధిత కమిటీలలో వినియోగదారుల సంఘాలకు అధికారిక ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని జ్ఞాపిక కోరింది. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం, వినియోగదారుల సంఘాలు సమన్వయంతో పనిచేసినప్పుడే బలమైన వినియోగదారుల రక్షణ వ్యవస్థను నిర్మించగలమని జ్ఞాపిక చైర్మన్ జి. సురేష్ కుమార్ తెలిపారు.



కార్మికుల సంక్షేమ నిధులున్నా ప్రయోజనం ఏమిటి? పథకాలు అమలు చేయకపోతే ప్రభుత్వం సమాధానం చెప్పాలి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మికులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. కార్మికుల నుంచి సంక్షేమ నిధులకు చందాలు వసూలు చేసి, వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అమలైన సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభించకుండా కేవలం ప్రకటనలకే పరిమితం చేయడం వల్ల వేలాది మంది కార్మికులు నష్టపోతున్నారని అన్నారు. కార్మికుల సంక్షేమం పేరుతో నిధులు సేకరిస్తూ, అవసరమైన సమయంలో అదే కార్మికులను ఆదుకోకపోతే ఆ నిధుల ఉద్దేశం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిర్మాణ రంగంలో ప్రమాదాలు నిత్యకృత్యంగా మారుతున్నా ప్రభుత్వం తగిన రక్షణ చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం అందించాలని, అంగవైకల్యానికి గురైన కార్మికులకు తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 1214 మెమోలకు సంబంధించిన క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించి నగదు చెల్లించాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ప్రమాద బీమా పథకాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయాలని, ప్రమాద బీమాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. కొత్త కార్మికుల నమోదు, పాత కార్మికుల రెన్యువల్స్‌ను ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ కొనసాగించాలని అన్నారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లను వెల్ఫేర్ బోర్డు ద్వారా చెల్లించాలని, అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు గృహ నిర్మాణానికి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు అందించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) మలోబులకు వినతిపత్రం సమర్పించారు. కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని ఎన్. నాగేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా కార్మికులను సమీకరించి ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్, సిఐటియు నగర కార్యదర్శి ముత్తుజ, శ్రీనివాసులు, పరమేశ్వర్, బంగారు నాగరాజు, నాగలక్ష్మి, ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.





అనంతపురం డివిజన్‌లోని అన్ని తపాలా కార్యాలయాల్లో శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా ప్రసాదం

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా ప్రసాదంను ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని తపాలా కార్యాలయాల ద్వారా భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అనంతపురం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ శ్రీ ఖ. అమర్‌నాథ్ తెలిపారు. దసరా పర్వదినాలను పురస్కరించుకుని భక్తులు విజయవాడకు వెళ్లకుండానే శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా ప్రసాదాన్ని తపాలా కార్యాలయాల ద్వారా పొందే సౌకర్యం కల్పించబడింది. లిఒక్కో ప్రసాదం ప్యాకెట్ ధర ?116/- (జీఎస్టీతో కలిపి)లిగా ఉంది. ప్రసాదం ప్యాకెట్‌లో: శ్రీ కనకదుర్గ అమ్మవారి లాకెట్ శక్తి కంకణం/కంకణం దారం కుంకుమ డ అక్షింతలు శ్రీ కనకదుర్గ ప్రభ పుస్తకం అమ్మవారి ప్రసాదం ఉన్నాయి. అనంతపురం డివిజన్ పరిధిలోని అన్ని తపాలా కార్యాలయాల్లో ఈ ప్రత్యేక దసరా ప్రసాద ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని శ్రీ ఖ. అమర్‌నాథ్, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, అనంతపురం డివిజన్ తెలిపారు. ప్రజలకు మరియు భక్తులకు ఆధ్యాత్మిక సేవలను మరింత చేరువ చేయడంలో భాగంగా ఇండియా పోస్ట్ అందిస్తున్న ఈ సదుపాయాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలని అనంతపురం డివిజన్ తపాలా శాఖ ఆకాంక్షిస్తోంది.శ్రీ ఖ. అమర్‌నాథ్ఎసూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ నంతపురం డివిజన్



3వ రోజుకు చేరిన కాంట్రాక్ట్ ఉద్యోగుల పోరాటం

-అత్యవసర సేవలు బంద్ కావడంతో నిలిచిన వైద్యం
-జిల్లా వ్యాప్తంగా మరింత ఉధృతంగా కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన
-వైద్య సేవలు అందక రోగుల అవస్థలు.. ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం
-సమ్మెకు పెరుగుతున్న మద్దతు.. అండగా నిలిచిన హింస యూనియన్, ప్రభుత్వ వైద్యుల సంఘం
-సమ్మెపై ప్రభుత్వ ఉక్కుపాదం...జిల్లా జేఏసీ చైర్మన్ శరత్ బాబు కో చైర్మన్ వెంకట్ నారాయణ, అధ్యక్షురాలు శ్రీదేవితో పాటు పలువురికి షోకాజ్ నోటీసులు





అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

ఆంధ్రప్రదేశ్ వైద్య మరియు ఆరోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అనంతపురం జిల్లావ్యాప్తంగా సాగుతున్న నిరవధిక సమ్మె మూడవ రోజుకు చేరింది. రోజురోజుకూ ఈ ఉద్యమం మరింత ఉధృతంగా మారుతోంది. ఆసుపత్రులలోని అన్ని విభాగాలకు చెందిన కాంట్రాక్టు ఉద్యోగులు పూర్తి స్థాయిలో విధులను బహిష్కరించి ఈ పోరాటంలో మమేకమయ్యారు. గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఆందోళనలకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పష్టమైన హామీ లభించకపోవడంతో, మూడవ రోజు కూడా అత్యవసర వైద్య సేవలను ఉద్యోగులు పూర్తిగా నిలిపివేశారు. అనంతపురం ప్రభుత్వ సర్వజనాసుపత్రితో పాటు జిల్లాలోని అన్ని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. అత్యవసర విభాగాలు కూడా మూతపడటంతో నిరుపేద రోగులు చికిత్స అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఆసుపత్రి ప్రాంగణంలో కాంట్రాక్ట్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. సమ్మెను భగ్నం చేసేందుకు ప్రభుత్వం అధికారులు మరియు యంత్రాంగం ద్వారా ఒత్తిడి పెంచుతోంది. ఇందులో భాగంగానే విధులు బహిష్కరించిన పలువురు కాంట్రాక్ట్ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జిల్లావ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ముఖ్యంగా జిల్లాలోని అసోసియేషన్ నాయకులకు ప్రభుత్వం షోకాజ్ నోటీసు జారీ చేసింది. దీనితో పాటు జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులకు హాజరుకాని స్టాఫ్‌కు కూడా అధికారులు షోకాజ్ నోటీసులు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఉక్కుపాదానికి, ఈ బెదిరింపులకు తాము భయపడేదే లేదని, నోటీసులతో ఉద్యమాన్ని అణచలేరని ఉద్యోగ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ సమ్మెకు ఏపీ హింస అధ్యక్షులు మహమ్మద్ షఫీ, కార్యదర్శి వేణుగోపాల్ మరియు ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షులు నాగేంద్ర గారు నేరుగా హాజరై తమ పూర్తి సంఘీభావం ప్రకటించారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్లు అత్యంత న్యాయమైనవని, వీరికి తమ సంఘాల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా జెఏసి చైర్మన్ శరత్ బాబు మరియు నర్సెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ.. తాము ఎన్నో ఏళ్లుగా నమ్ముకున్న రెగ్యులరైజేషన్ మరియు వంద శాతం పూర్తి వేతనం వంటి డిమాండ్లపై ప్రభుత్వం జీఓలు విడుదల చేసే వరకు వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. అక్టోబర్ 3 డెడ్‌లైన్ ముగిసినా మంత్రులు, అధికారులు ఫైళ్లు కదల్చకుండా కాలయాపన చేయడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని, రోగుల కష్టాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

బీసీలకు 34 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించేందుకు చంద్రబాబు కృషి..అనంతపురం నగర టీడీపీ అధ్యక్షుడు సుధాకర్ యాదవ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

బీసీలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించడమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యమని అనంతపురం నగర టీడీపీ అధ్యక్షుడు సుధాకర్ యాదవ్ అన్నారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, క్లస్టర్ ఇంచార్జ్ నరిపుటి రమణ, కార్పొరేషన్ డైరెక్టర్లు కడియాల కొండన్న, పరమేశ్వర్, టిడిపి నాయకులతో కలిసి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్ పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో టీడీపీకి ప్రత్యేక చరిత్ర ఉందని, నాడు అన్న ఎన్టీఆర్ ప్రారంభించిన సామాజిక న్యాయ విధానాలను నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరింత ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం దక్కాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం 34 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు చిత్తశుద్ధితో చర్యలు చేపడుతోందని సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. బీసీలకు అధికారం, అవకాశాలు, నిర్ణయాధికారంలో భాగస్వామ్యం కల్పించడమే టీడీపీ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు అమలులో ఉన్న 34 శాతం రాజకీయ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించడం వల్ల బీసీ వర్గాలకు తీవ్ర నష్టం జరిగిందని



సుధాకర్ యాదవ్ విమర్శించారు. బీసీల రాజకీయ అవకాశాలను తగ్గించిన ఆ నిర్ణయాన్ని బీసీ సమాజం ఎప్పటికీ మరిచిపోదని అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసే విధానానికి టీడీపీ పూర్తిగా వ్యతిరేకమని, వారిని రాజకీయంగా ఎదిగేలా చేసి పాలనలో భాగస్వాములను చేయడమే పార్టీ సిద్ధాంతమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు టీడీపీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం కోసం ముందుకు సాగుతోందని సుధాకర్ యాదవ్ తెలిపారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ప్రభుత్వం న్యాయపరమైన అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ ముందుకు తీసుకెళ్తుందని సుధాకర్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు బండి కాశీ విశ్వనాథ్, కోనంకి భక్తవత్సలం నాయుడు, దాదు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై ఎమ్మెల్యే దగ్గుపాటి కీలక భేటీ



-టిడిపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడితో ఎమ్మెల్యే సమావేశం
-పల్లా శ్రీనివాసరావుతో పలు అంశాలపై చర్చించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజయవాడలో కీలక నాయకులతో సమావేశమయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును రాష్ట్ర మంత్రి సవితమ్మ, సహచర ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులతో కలిసి



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై రాష్ట్ర అధ్యక్షుడితో ఎమ్మెల్యేలు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో అనంతపురం నియోజకవర్గంలో పార్టీ పరంగా ఉన్న తాజా రాజకీయ పరిస్థితులు, స్థానికంగా నెలకొన్న పరిణామాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు మరియు తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించారు పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం, నాయకులు, కార్యకర్తలు మరింత



సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులను పూర్తి స్థాయిలో సమాయత్తం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర అధ్యక్షుడు వల్లా శ్రీనివాసరావు కీలక దిశానిర్దేశం చేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. అనంతపురం స్థానిక సంస్థల ఎన్నికలలో మేయర్, మున్సిపాలిటీ స్థానాలతో పాటు పంచాయతీల్లోనూ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

రంపుల ఘాట్‌లో ప్రయాణమంటే హడల్

-రంపుల ఘాట్ ప్రారంభంలో రహదారిపై వడిన బండరాయి
- హైవేపై కొండచరియలు, మట్టిపెళ్లలు
- వారం దాటినా తొలగింపు చర్యలు శూన్యం
- వాహనచోదకులకు తప్పని అవస్థలు

కదిలించే వార్త, అక్టోబర్ 08 :

స్థానిక రంపుల ఘాట్‌లో పలు చోట్ల వారం రోజుల క్రితం కొండచరియలు, మట్టిపెళ్లలు విరిగిపడ్డాయి. కానీ అధికారులు ఇప్పటి వరకు వాటిని తొలగించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీంతో వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. రాజమహేంద్రవరం నుంచి రంపుల ఘాట్ మీదుగా విజయనగరం వరకు జాతీయ రహదారి నిర్మాణం జరుగుతున్నది. రంపుల ఘాట్‌లో దాదాపు 90 శాతం పనులను జాతీయ రహదారుల అధికారులు పూర్తి చేశారు. ఘాట్‌లో కొండలను తొలిచి రహదారి నిర్మించడం, పైనుంచి దిగువకు కొండచరియలు పడకుండా రక్షణ గోడ నిర్మించకపోవడం వల్ల చిన్నపాటి వర్షం కురిసినా రహదారిపైకి బండరాళ్లు, మట్టిపెళ్లలు పడుతున్నాయి. తాజాగా కురిసిన వర్షాలకు వలు చోట్ల బండరాళ్లు, మట్టి పెళ్లలు వడ్డాయి. వర్షాలు తెరిపి ఇచ్చి వారం రోజులు కావస్తున్నప్పటికి జాతీయ రహదారుల అధికారులు కొండచరియలు, మట్టిపెళ్లలను తొలగించేందుకు కనీస చర్యలు చేపట్టలేదు. దీంతో రాత్రి వేళ ఈ ఘాట్‌లో రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ మార్గంలో కొత్తగా ప్రయాణించే వారు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికైనా హైవే



అథారిటీ అధికారులు స్పందించి కొండచరియలు, మట్టిపెళ్లలను తొలగించాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

క్షయ రహిత జిల్లాయే లక్ష్యం

-మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ టి.శ్రీపూజ
-జాయింట్ కలెక్టర్ టి.శ్రీపూజ

కదిలించే వార్త, అక్టోబర్ 08 :

జిల్లాను క్షయ రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని జాయింట్ కలెక్టర్ తిరుమానిశ్రీపూజ అన్నారు. స్థానిక ఎన్ఆర్ శంకర న్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన 'క్షయ ముక్త భారత్ అభియాన్' కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా యంత్రాంగం, యువత సమన్వయంతో జిల్లాను క్షయ రహితం చేయడానికి కృషి చేయాలన్నారు. గిరిజన ప్రాంతంలో టీబీపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, జోష్ టీమ్‌ల పేరిట యువతను భాగస్వాములను చేస్తూ వలు అవగాహన కార్యక్రమాలు రూపొందించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ప్రజలకు క్షయపై సంపూర్ణ అవగాహన కల్పించడంతో పాటు బాధితులకు మెరుగైన సేవలందించాలన్నారు. క్షయ సోకితే బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని. వైద్యులను సంప్రదించి ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందన్నారు. అనంతరం అతిథులు, తదితరులతో జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ క్షయ రహిత ప్రతిజ్ఞ చేయించారు. క్షయ రహిత ప్రచారంలో యువతను భాగస్వాములను చేసే జోష్ టీమ్ ఫొటో స్టాండ్‌లో ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ రియాజ్‌బేగ్, జిల్లా విద్యాశాఖాధికారి భానుమూర్తిరాజు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్



డాక్టర్ శ్రీనివాసరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎర్రయ్య, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి దప్పోడి వెంకటరమణ, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కళాప్రదర్శనలకు బొబ్బిలి కళాకారులు

-ప్రదర్శనకు సిద్ధమైన కళాకారులు

కదిలించే వార్త, అక్టోబర్ 08 :



స్థానిక ఆనందో బ్రహ్మ అకాడమీలో ఉచిత శిక్షణ చెందిన పలువురు కోలాటం కళాకారులు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న పలు ఉత్సవాలలో ప్రదర్శనలు ఇవ్వనున్నారని ఆ సంస్థ వ్యవస్థాపకుడు మింది విజయమోహనరావు తెలిపారు. స్థానిక కోటలో గురువారం కోలాటం కళాకారులను అభినందిస్తూ ప్రదర్శనలకు సాగనంపారు. శుక్రవారం విశాఖపట్నంలో, ఈ నెల మూడో వారంలో శ్రీకాళహస్తిలో, సీతంపేటలో జరిగే గిరిజన ఉత్సవాలు, విజయవాడలో కనకదుర్గమ్మ, విజయనగరం పైడితల్లమ్మ ఉత్సవాలలో ప్రదర్శనలు ఇవ్వనున్నారన్నారు.

విద్యార్థులు ఇష్టంగా చదవాలి

-విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి
-ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

కదిలించే వార్త, అక్టోబర్ 08 :



విద్యార్థులు ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కన్నమడకల మండల పరిషత ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. విద్యార్థులతో ఆమె కాసేపు మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగ అనసూయ, ఎంఈవో ఓంకార్ యాదవ్, హెచఎంలు మద్దమ్మ, బేగ్, టీడీపీ మండల కన్వీనర్ నాగిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు సి.సుధాకర్ రావు, నాగేశ్వరరెడ్డి, విద్యాకమిటీ చైర్మన రామ కృష్ణ, గ్రామ పెద్దలు వెంకటేశ్వర్లు, శివకుమార్, ఎల్ల నాగన్న, ఉపాధ్యా యులు పాల్గొన్నారు. గ్రామీణులకు ఆధునిక వైద్యసేవలు: గ్రామీణులకు ఆధునిక వైద్యసేవలు అందించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. గురువారం ఓర్వకల్లులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మెడికల్ ఆఫీసర్ డా.కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌నకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేట్ ఆసుప త్రుల కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయన్నారు. అనంతరం ఆమె ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యసే వలు, సౌకర్యాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందరెడ్డి, మండల కన్వీనర్ నాగిరెడ్డి, వైద్యులు దాదాబాషా, నిక్కత నసీరున, ఆసుపత్రి కమిటీ సభ్యులు లక్ష్మీకాంతరెడ్డి, నుశీలమ్మ, సింగిల్ విండో చైర్మన్లు సుధాకర్ రావు, నాగేశ్వరరెడ్డి, నాయకులు రాంభూపాల్ రెడ్డి, యేసే పు, మీదివేముల రామాంజనేయులు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

లారీని ఢీకొట్టిన కారు

-కారులో ఇరుక్కుపోయిన క్షతగాత్రులు

కదిలించే వార్త, అక్టోబర్ 08 :



మిత్రులతో కలిసి మంత్రాలయం రాఘవేంద్రస్వామిని దర్శించుకుని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా.. లారీని వారి కారు ఢీకొనడంతో నలుగురు మిత్రులలో ఒకరు భుజేంద్ర(40) అక్కడికక్కడే మృతి చెందాడు. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గురువారం మండల పరిధిలోని రాతన సమీపంలో మంత్రాలయం-బెంగళూరు ప్రధాన రహదారిలో కర్ణాటక రాష్ట్రం చిక్‌బల్లాపూర్ చెందిన భుజేంద్ర, బాలకృష్ణ, ప్రకాష్, సుదీప్ మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనం చేసుకుని తిరిగి వెళ్తుండగా.. తుగ్గలి మండలం రాతన సమీపంలో ఎదురుగా గుత్తి నుంచి వస్తున్న లారీని వీరి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయి అందులోనే నలుగురు ఇరుక్కుపోయారు. అటువైపు వెళ్లున్న వాహనదారులు వారిని బయటకు తీశారు. భుజేంద్ర అక్కడికక్కడే మృతిచెందాడు. మిగిలిన ముగ్గురు స్నేహితులు బాలకృష్ణ, ప్రకాష్, సుద?పలను పత్తికొండ ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు వైద్యశాలకు తరలించారు. ఈ ముగ్గురిలో సుద?పకు తీవ్ర గాయాలయ్యాయి. పత్తికొండ రూరల్ సీఐ పెద్దయ్య నాయుడు, తుగ్గలి జొన్నగిరి ఎస్ఐలు నరేష్, మల్లికార్జున సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను పత్తికొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. భుజేంద్ర మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ప్రధాన రహదారిలో ప్రమాదం జరగడంతో రోడ్డుకు అడ్డంగా లారీ ఉండటంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసి వాహన రాకపోకలకు కృషి చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనీ పోలీసులు తెలిపారు.

తాగునీటి వెతలకు చెక్

-తాండవ రిజర్వాయర్
-జల్ జీవన్ మిషన్- అమరజీవి జలధార' వథకం కింద రూ.2,050 కోట్లు మంజూరు
-పరిపాలన అనుమతులు జారీ చేసిన ప్రభుత్వం
-రెండు ప్రధాన కంపెనీలకు పనులు అప్పగింత
-20 మండలాల్లో 1,223 గ్రామాలకు రక్షిత నీరు
-రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని లక్ష్యం
-లక్షలాది మందికి తీరనున్న దాహార్తి



కదిలించే వార్త, అక్టోబర్ 08 :

జిల్లా ప్రజల తాగునీటి ఇక్కట్లు రెండేళ్లలో పూర్తిగా తీరనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'జల్ జీవన్ మిషన్- అమరజీవి జలధార' వథకం కింద జిల్లాకు రెండు భారీ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులను మంజూరు చేసింది. మల్టీ విలేజ్ స్కీమ్ (ఎంవీఎస్) రూ.2,050 కోట్లతో చేపట్టే ఈ పనులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే జిల్లాలో 20 మండలాల్లో 1,223 గ్రామాలకు పుష్కలంగా రక్షిత నీరు సరఫరా అవుతుంది. వేసవిలో తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామీణులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రెండు భారీ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులను మంజూరు చేసింది. 'జల్ జీవన్ మిషన్- అమరజీవి జలధార' వథకం కింద చేపట్టే వీటి పనులు పూర్తయితే ఇంటింటికీ కొళాయి ద్వారా తాగునీరు సరఫరా అవుతుంది. నీటి కోసం కాకినాడ జిల్లా ఏలేరు, అనకాపల్లి జిల్లా తాండవ రిజర్వాయర్లను ఎంపిక చేశారు. ఏలేరు రిజర్వాయర్ ఆధారంగా రూ.1,550 కోట్లతో ఒక ప్రాజెక్టు, తాండవ రిజర్వాయర్ ఆధారంగా రూ.500 కోట్లతో మరో ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఈ రెండు ప్రాజెక్టు పనులను రెండేళ్లలో పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఏలేరు వాటర్ గ్రిడ్ ద్వారా అనకాపల్లి, ఎలమంచిలి, చోడవరం, పాయకరావుపేట (కోటవురట్ల మండలం మినహా), పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 మండలాల్లో 895 గ్రామాలకు; తాండవ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా నర్సీపట్నం, పాయకరావుపేట నియోజకవర్గాల్లో ఐదు మండలాల్లో 328 గ్రామాలకు తారునీటిని సరఫరా చేస్తారు. మాడుగుల మినహా మిగిలిన అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు ఈ వాటర్ గ్రిడ్ల పరిధిలో వున్నాయి. రెండేళ్లలో పూర్తి 'జల్ జీవన్ మిషన్- అమరజీవి జలధార' పథకం కింద సుమారు రెండు వేల కోట్ల రూపాయలతో చేపట్టనున్న రెండు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా విధించింది. 2011 జాభా లెక్కల ప్రకారం 12,94,579 మందికి రక్షిత తాగునీరు సరఫరా అవుతుంది. గ్రామాల్లో ఇంటింటికీ కొళాయి ద్వారా నీటిని అందిస్తారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పనులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు జారీ చేసింది. ఏలేరు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను హైదరాబాద్‌కు చెందిన ఎన్‌సీసీ లిమిటెడ్, తాండవ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పనులను మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ చేపట్టనున్నాయి. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, నిర్దీత గడువు (రెండేళ్లు)లోగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనిల్‌కుమార్ 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధికి తెలిపారు. తాగు అవసరాల కోసం భూగర్భ జలాలపై ఆధారపడుతున్న వందలాది గ్రామాల ప్రజలకు ఈ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు వరంగా మరనున్నాయని పేర్కొన్నారు

విదేశీ ఉన్నత విద్య, స్కాలర్‌షిప్ అవకాశాలపై పీవీకేకే ఐటీలో అవగాహన సదస్సు

అనంతపురం, విద్య, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

అనంతపురంలోని పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కెరీర్ గైడెన్స్ సెల్ (CGC) ఆధ్వర్యంలో బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు “విదేశాల్లో ఉన్నత విద్య -- స్కాలర్‌షిప్ అవకాశాలు” అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన గ్లోకల్ ఎడ్ (GlocalEd) సంస్థ క్రియేటివ్ లీడ్, డిజైన్ స్పెషలిస్ట్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ శుభాంగి చౌధరి ముఖ్య వక్తగా హాజరై విద్యార్థులకు విదేశీ విద్యావకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు తమ ఆసక్తులు, ఆర్థిక వరిస్థితులు, భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలను దృష్టిలో ఉంచుకొని సరైన విశ్వవిద్యాలయాన్ని, కోర్సును ఎంపిక చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశ విధానాలు, స్కాలర్‌షిప్‌లు, అర్హతలు, విద్యా రుణాలు, వీసా ప్రక్రియలతో పాటు IELTS, TOEFL వంటి భాషా నైపుణ్య వరీక్షల ప్రాధాన్యతను వివరించారు. విదేశీ విద్యకు అవసరమైన ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవడం ద్వారా మెరుగైన అవకాశాలను అందివుచ్చుకోవచ్చని తెలిపారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కిషోర్ పల్లె మాట్లాడుతూ విద్యార్థులు ప్రపంచస్థాయి విద్యావకాశాలను సద్వినియోగం చేసుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాల్లో లభించే స్కాలర్‌షిప్‌లపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం ఉద్యోగ అవకాశాలకే పరిమితం కాకుండా ఉన్నత విద్య, పరిశోధన, అంతర్జాతీయ కెరీర్ అవకాశాలపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్పొరేట్ అండ్ ప్లేస్మెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ వహీదా మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతేష్టి, పిండ ప్రధాన కార్యక్రమం













అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

అందరూ ఉండి అనాధలుగా మిగిలి చివరి మజిలీలో ఎవరు తోడు రాక వదిలేసిన ఎంతోమంది అనాధలకు తామున్నావని భరోసా ఇస్తూ వారి చివరి మజిలీ గౌరపంగా నిర్వహిస్తూ మానవత్వం చాటుకుంటుంది సాయి ట్రస్ట్ ఇప్పటివరకు దాదాపు 1900 మందికి అంతిమ సంస్కరణ నిర్వహించి అంతటితో ఆగకుండా వారికి ఉత్తమ గతులు లభించాలని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మరో జన్మ గౌరవప్రదంగా ఉండాలని ఆశిస్తూ హిందూ సంప్రదాయం ప్రకారము ప్రతి సంవత్సరము రెండుసార్లు పిండ ప్రధాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గత ఒకటిన్నర సంవత్సరంగా అంతిమ సంస్కారాలు నిర్వహించిన ఎంతోమంది అస్థికలను తెలంగాణ రాష్ట్రం బీచ్ వల్లి వద్ద గల కృష్ణానది ఘాట్లో అంతేష్టి కార్యక్రమాలను నిర్వహించి అస్తి నిమజ్జనం చేశారు. అనంతరం వారి అందరికీ మహాలయ ద్వాదశి నాడు పిండప్రధాన కార్యక్రమం నిర్వహించామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఆనంద శర్మ వేణుగోపాల శాస్త్రి గారి పర్యవేక్షణలో జరిగినది. ఈ కార్యక్రమానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ మాతృమూర్తి శ్రీమతి వై రుక్మిణి ఆర్థిక సాయం అందించారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశం.. వారం రోజుల్లోనే మహిళకు ఇల్లు

-1వ తేదిన పింఛన్ పంపిణీలో ఎమ్మెల్యే దృష్టికి ఇంటి సమస్య


-టిడ్కో ఇంటికి డబ్బు కట్టినా ఇల్లు చూపలేదన్న మహిళ

-సరిగ్గా వారం రోజులలోపు ఇంటి పత్రం మహిళకు అందించిన అధికారులు

-ఎమ్మెల్యే స్పందనపై మహిళ కృతజ్ఞతలు.. స్థానికుల హర్షం

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 08 :

ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించి.. వాటిని వేగంగా పరిష్కరించడమే ధ్యేయంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు మరోసారి తన మార్క్ స్పందనను చూపించారు. నారాయణపురం పంచాయతీ రాయల్ నగర్‌లో ఈ నెల 1వ తేదీన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు పాల్గొన్నారు. ఆ సమయంలో కాలనీకి చెందిన లక్ష్మి అనే మహిళ తన బాధను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. గత 14 సంవత్సరాలుగా రాయల్ నగర్ నందు నివాసం ఉంటున్నామన్నారు. గతంలోనే టిడ్కో ఇంటి కోసం ప్రభుత్వం నిర్దేశించిన సొమ్మును చెల్లించామని, అయినప్పటికీ తమకు ఇంకా నివాసం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా డబ్బులు కట్టినందుకు సంబంధించిన ఎలాంటి అధికారిక పత్రాలు కూడా తమకు అందలేదన్నారు. డబ్బు చెల్లించి కూడా.. సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మహిళ సమస్యను విన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు తక్షణమే అక్కడికక్కడే స్పందించారు. ఈ విషయమై ఎంపీడీఓ, హౌసింగ్ అధికారులతో మాట్లాడి.. లబ్ధిదారురాలి రికార్డులను పరిశీలించి త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో రంగంలోకి దిగిన హౌసింగ్ అధికారులు బాధితురాలి దరఖాస్తును, ఇతర వివరాలను పరిశీలించి ప్రక్రియను వేగవంతం చేశారు. ఎమ్మెల్యే ఆదేశించిన కేవలం వారం రోజుల్లోనే లక్ష్మికి టిడ్కో నివాసాన్ని మంజూరు చేస్తూ హౌసింగ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన అధికారిక పత్రాలను గురువారం అధికారులు స్వయంగా లబ్ధిదారురాలికి అందజేశారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న తమ సమస్య, ఎమ్మెల్యే చొరవతో వారం రోజుల్లోనే పరిష్కారం కావడం పట్ల సదరు దంపతులు హర్షం వ్యక్తం చేశారు. మాటల్లో కాకుండా చేతల్లో తమకు న్యాయం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారికి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి పనితీరు ఇలా ఉంటుందని స్థానిక టీడీపీ నాయకులు తెలిపారు. ఆయన దృష్టికి ఎలాంటి సమస్య వెళ్లినా వెంటనే స్పందిస్తారని.. రెండేళ్లలో ఇలాంటివి ఎన్నో చేశారని టిడిపి నాయకులు పేర్కొన్నారు.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 &
Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710